# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption

హైదరాబాద్
27-3-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 9

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




# భారత్ మా మిత్రదేశం

ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులతో మొదలైన పశ్చిమాసియా యుద్ధం.. చినికి చినికి ప్రపంచ సమస్యగా మారింది. చమురు రవాణా మార్గమైన హార్మోజ్ జలసంధిని ఇరాన్ దిగ్బంధించడంతో.. భారత్ సహా పలు దేశాల్లో సంక్షోభ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో ప్రపంచ దేశాలన్నీ తమకు శత్రువులు కాదని, మిత్రదేశాలకు చమురు రవాణా విషయంలో ఎటువంటి అడ్డంకులు సష్టించబోమని ఇరాన్ ప్రకటించింది. ఈ మేరకు తమ మిత్రదేశాలు, శత్రు దేశాల జాబితా విడుదల చేసింది.

## ఇరాన్ ప్రకటన.. ఫ్రెండ్లీ దేశాల జాబితాలో చోటు
## రష్యా, చైనా, పాకిస్థాన్, ఇరాక్ పేర్లు కూడా
## హార్మోజ్ జలసంధి ద్వారా రవాణాకు అనుమతి
## శత్రు దేశాల జాబితాలోఅమెరికా, ఇజ్రాయెల్
## పలు గల్ఫ్ దేశాలూ శత్రువులుగా ప్రకటన

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో

ఇరాన్ మిత్ర దేశాల జాబితాలో భారత్ కు కూడా చోటు కల్పించడం ఊరటనిచ్చే విషయం. పశ్చిమాసియా యుద్ధంలో బాధిత దేశంగా ఉన్న ఇరాన్.. తెగువతో పోరాడుతూ శత్రువులను స్పష్టమైన సంకేతాలు పంపుతోంది. తమ అధీనంలోని హార్మోజ్ జలసంధిని ఉపయోగించుకోవడం ద్వారా ప్రపంచానికి తమ అవసరమేంటో చెబుతోంది. తద్వారా అంతర్జాతీయ సమాజం నుంచి మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తోంది. మరోవైపు ఇరాన్ మీద యుద్ధం మొదలుపెట్టి నెల

2లో

2లో

# బతుకులు బుగ్గి

## మార్కాపురం శివారులో టిప్పర్‌ను ఢీకొన్న ట్రావెల్స్ బస్సు
## ఐదు నెలల పసికందు సహా 14 మంది సజీవ దహనం



- 29 మందికి గాయాలు గుర్తుపట్టలేనంతగా కాలిపోయిన మృతదేహాలు
- డీఎన్ఏ పరీక్షలు చేయించి బంధువులకు అప్పగించేందుకు ఏర్పాట్లు
- మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు, క్షతగాత్రులకు రూ.2 లక్షల పరిహారం
- బస్సుప్రమాదంపై చంద్రబాబు దిగ్భ్రాంతి
- ప్రమాదంపై అధికారులతో ఆరా
- క్షతగాత్రులకు మెరుగైన సేవలకు ఆదేశం
- మార్కాపురం ప్రమాదంపై ప్రధాని దిగ్భ్రాంతి
- బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటన
- మృతుల కుటుంబాలకు 2లక్షలు, క్షతగాత్రులకు 5వేల పరిహారం

మార్కాపురం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రాయవరం సమీపంలో పలకల క్వారీల వద్ద టిప్పర్‌ను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టింది. దీంతో బస్సుతో పాటు టిప్పర్‌లోనూ మంటలు చెలరేగాయి. ప్రమాదంలో బస్సులోని 13 మంది ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. వారి మృతదేహాలను వెలికితీశారు. మరో 28 మందికి గాయాలయ్యాయి. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదంతో బస్సు, టిప్పర్ పూర్తిగా దగ్ధమయ్యాయి.



2లో

**మార్కాపురం, (క్రైమ్ మిర్రర్):** బస్సును హరికృష్ణ ట్రావెల్స్‌కు చెందినదిగా గుర్తించారు. గురువారం తెల్లవారు జామున ఆరుగంటల సమయంలో ఈ ఘోరం జరిగింది. ఘటనాస్థలికి పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను మార్కాపురంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది.



## కవిత కొత్త పార్టీ తెలంగాణ ప్రజా జాగృతి

### నేడు నిజామాబాద్ వేదికగా ప్రకటన
### రాజకీయ నిర్ణయాలు ప్రకటించే అవకాశం

**హైదరాబాద్,, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాజకీయాల్లో పెను సంచలనం సృష్టిస్తూ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తన సొంత రాజకీయ పార్టీని ప్రకటించేందుకు సిద్ధమయ్యారు.

2లో

## కడియం , సంజయ్‌లపై విచారణ

### విచారణ ఏప్రిల్ 16కు వాయిదా

- మిగతా 2వ పేజీలో

# మోదీ ప్రకటన వల్లే..

### గ్యాస్ కల్లోలానికి ప్రధాన మంత్రి వ్యాఖ్యలే కారణం?
### కరోనా తరహా సంక్షోభం ఎదురవుతోందన్న మోదీ
### తీవ్ర ఆందోళనకు గురైన వాహనదారులు
### పెట్రోలు బంకుల్లో భారీ సంఖ్యలో బారులు
### బంకుల వద్ద నో స్టాక్ బోర్డులు.. కొన్నిచోట్ల తాళం

2లో



హైదరాబాద్‌లో పెట్రోలు బంకులకు తాళం వేస్తున్నారు. కొన్ని బంకుల్లో తాళం వేయకపోయినా.. నో స్టాక్ బోర్డులు పెడుతున్నారు. దీంతో ద్విచక్ర వాహనదారుల నుంచి కార్ల యజమానుల వరకు తీవ్రస్థాయిలో ఆందోళన చెందుతున్నారు. తెరిచి ఉంచిన బంకుల వద్ద పెద్దసంఖ్యలో వాహనాలతో బారులు తీరుతున్నారు. ఈ పరిస్థితి హైదరాబాద్ లో మాత్రమే కాదు..

# పద్దులపై చర్చలకు బదులు గొప్పలా?

### మిషన్ భగీరథ పేరుతో డబ్బు దుబారా
### దీనిపై ఎక్కడికైనా వెళ్లి పరిశీలిద్దామా
### సభలో బీఆర్ఎస్ సభ్యుల తీరుపై మండిపడ్డ భట్టి



**హైదరాబాద్,, (క్రైమ్ మిర్రర్):** బీఆర్ఎస్ శాసనసభ్యులు పద్దులపై చర్చను పక్కనపెట్టి, గత పదేళ్ల కేసీఆర్ ప్రభుత్వ పాలన గురించి గొప్పలు చెప్పుకోవడమే లక్ష్యంగా మాట్లాడుతున్నారని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క చురకలంటించారు.. ప్రజా సమస్యలపై చర్చించాల్సింది పోయి గత ప్రభుత్వం గొప్పలు చేసిందని చెప్పడానికి ప్రాధాన్యం ఇవ్వడం సిగ్గుచేటన్నారు. అసెంబ్లీలో

4లో

## ఇరాన్‌కు మరోమారు ట్రంప్ వార్నింగ్

### ఆలస్యం చేస్తే పరిస్థితులు మారిపోతాయి
### త్వరగా ఒప్పందానికి రావాలని హెచ్చరిక

వాషింగ్టన్: ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి హెచ్చరికలు జారీ చేశారు.

## ఏప్రిల్ 2నుంచి 5 మండలాల్లో ఇంటిగ్రేటెడ్ భూభారతి

### సర్వే నుంచి రిజిస్ట్రేషన్ వరకు.. అంతా ఒకే గొడుగు కిందకు
### ఒకే క్లిక్‌తో సమస్త భూ సమాచారం
### ప్రతి సర్వేనెంబర్‌కు భూధార్ నెంబర్
### రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

2లో

## చిన్నారులకు నాణ్యమైన విద్య.. పోషకాహారం

### ప్రముఖ ఆర్థికవేత్త కార్తీక్ మురళీధరన్‌తో రేవంత్ రెడ్డి
### సమగ్ర మానవాభివృద్ధి అంశంపై సమీక్ష

**హైదరాబాద్,, (క్రైమ్ మిర్రర్):** : రాష్ట్రంలోని ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య, పోషకాహారం అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని

2లో

# మోదీ ప్రకటన వల్లే..

(మొదటి పేజీ తరువాయి)

దేశ రాజధాని ఢిల్లీ సహా దాదాపు అన్ని రాష్ట్రాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. అయితే ఇందుకు ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యలే కారణమన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులు, యుద్ధంపై అమెరికా దోబూచులాడడం, మరోవైపు.. అమెరికా ఆగినా.. తాము మాత్రం యుద్ధాన్ని ఆపేది లేదని ఇజ్రాయెల్ ప్రకటించడం, యుద్ధం కొనసాగుతుండడంతో సహజంగా చమురు రవాణా వ్యవస్థలు ఇంకా సాధారణ స్థితికి చేరుకోలేదు. మరోవైపు.. చమురు ధరలు బ్యారెల్‌కు 100 డాలర్లకు పెరిగిపోయింది. దీంతో పాకిస్థాన్ సహా పలు దేశాలు.. చమురును కొనుగోలు చేయడం మానేశాయి. అంతేకాదు.. వాటిపై ఇస్తున్న రాయితీలను కూడా నిలిపివేశాయి. దీంతో ప్రపంచ వ్యాప్తంగా సంక్షోభం నెలకొంది. అయితే.. ఈ విషయంలో భారత్ కొంత మెరుగ్గానే ఉందని చెప్పవచ్చు. గల్ఫ్ దేశాలకు ప్రత్యామ్నాయంగా అర్జెంటీనా సహా. రష్యా వంటి కీలక చమురు ఉత్పత్తి దేశాల నుంచి భారీ ఎత్తున చమురును భారత్ కొనుగోలు చేస్తోంది. అదే సమయంలో చమురు నిక్షేపాలను ఇంకా వెలికి తీయలేదు. ఒకరకంగా చూసుకుంటే.. మనకు వచ్చే నాలుగు నెలల వరకు కూడా ఎలాంటి ఇబ్బందులు లేని విధంగానే చమురు నిల్వలు, గ్యాస్ నిక్షేపాలు ఉన్నాయి.

ప్రపంచమంతా సంక్షోభ పరిస్థితులపై ఆందోళన చెందుతున్న సమయంలో మన దేశంలో పరిస్థితి సానుకూలంగా ఉన్నా.. ప్రధాని నరేంద్ర మోదీ మాత్రం పార్లమెంటులో ప్రజలను తీవ్ర ఆందోళనకు గురి చేసే ప్రకటనలు చేశారు. పశ్చిమాసియా యుద్ధం, మన దేశంలో పరిస్థితులను వివరిస్తూ మంగళవారం పార్లమెంటులోమాట్లాడిన ప్రధాని.. ప్రస్తుత సంక్షోభ సమయంలో ప్రజలదరూ అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. అంతేకాకుండా.. ప్రసుతం మనకు కరోనా నాటి పరిస్థితులు ఎదురవుతున్నాయని వ్యాఖ్యానించారు. ప్రధాని చేసిన ఈ రెండు వ్యాఖ్యలు.. దేశ ప్రజలపై తీవ్ర ప్రభావం చూపించాయి. ప్రజలంతా ఆందోళనకు గురై ఎప్పుడు, ఏ క్షణంలో, ఏం జరుగుతుందోనన్న ఉద్దేశంతో పెట్రోల్ బంకుల ముందు, గ్యాస్ డీలర్ల ముందు క్యూ కట్టారు. ఇక, ఆయా బంకుల యజమానులు కూడా .. ప్రస్తుతం బ్లాక్‌లో విక్రయిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. మరికొందరు నిల్వలను దాచిపెడుతున్నారు. ఓవైపు ఇరాన్ తో యుద్ధం విషయంలో అమెరికా అధ్యక్షుడు వెనక్కి తగ్గుతున్న పరిస్థితులు ఉండగా.. మోదీ మాత్రం ప్రజల్లో ధైర్యాన్ని నింపడానికి బదులు ఆందోళన కలిగించేలా వ్యవహరించారు. దీంతో నష్టనివారణ చర్యలకు దిగిన కేంద్ర ప్రభుత్వం వెంటనే.. దేశంలో పెట్రోల్, గ్యాస్ సంక్షోభం లేదని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రకటన చేసింది. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం కూడా తగినన్ని నిల్వలు ఉన్నాయని ప్రకటించింది. ఈ ప్రకటన తరువాత ప్రజల్లో మార్పు వస్తుందా? అన్నది వేచిచూడాల్సి ఉంది.

# భారత్ మా మిత్రదేశం

(మొదటి పేజీ తరువాయి)

రోజులు పూర్తవుతున్నా.. అమెరికా ఎటువంటి పట్టు సాధించలేకపోయింది. నాలుగు రోజుల్లో ఇరాన్ పని పడతామని, ఆ తరువాత వాళ్లే కాళ్ల బేరానికి వస్తారని భావించిన డొనాల్డ ట్రంప్ కు ఇరాన్ చుక్కలు చూపిస్తోంది. దీంతో గౌరవనీయమైన ముగింపు కోసం అమెరికా చూస్తుండగా.. ఇజ్రాయెల్ అస్తిత్వ సమస్యగా భావిస్తోంది. ఇంతదూరం వచ్చాక వదలవద్దన్నది ఆ దేశం ఉద్దేశంగా కనిపిస్తోంది. ఇరాన్ మాత్రం.. తమ జోలికి వచ్చారు, కాబట్టి అంత సులువుగా తాము వదిలిపెట్టబోమని అంటోంది. దాంతో ఈ యుద్ధం ప్రపంచాన్నే పెద్ద సంక్షోభంలోకి నెట్టే దిశగా సాగుతోంది. ఈ యుద్ధం సుదీర్ఘ కాలం కొనసాగితే ఇంధన సమస్యలతో పాటు గ్యాస్ సమస్య తలెత్తి దేశాలకు దేశాలే ఆర్థిక సునామీకి గురయ్యే ప్రమాదం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

### ఆ దేశాలు చమురు తీసుకెళ్లవచ్చు..

ప్రపంచంలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో ఇరాన్ పై ప్రపంచ దేశాల ఒత్తిడి పెరుగుతోంది. యుద్ధం విరమించుకోవాలని కొన్ని దేశాలు కోరుతున్నాయి. అందరికీ చమురు రవాణాకు హోర్మోజ్ జలసంధి కీలకం కావడంతో అన్ని దేశాలూ ఇరాన్ తోనే సంప్రదింపులు జరుపుతున్నాయి. అయితే యుద్ధం విషయంలో వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేస్తూనే మధ్యే మార్గాన్ని ఇరాన్ ప్రకటించింది. హోర్మోజ్ జలసంధి మూసుకుని పోలేదని, అది తమ మిత్ర దేశాలకు అందుబాటులోనే ఉంటుందని స్పష్టం చేసింది. శత్రు దేశాలకు మాత్రం ఈ జల సంధిలో అడుగుపెట్టే అవకాశం కూడా ఇవ్వబోమంటోంది. ఈ మేరకు తమ మిత్ర దేశాలు, శత్రు దేశాల జాబితాలను ఇరాన్ ప్రకటించింది. మిత్ర దేశాల జాబితాలో భారత్ తోపాటు రష్యా, చైనా, పాకిస్తాన్, ఇరాక్ పేర్లను చేర్చింది. తమ మిత్ర దేశాలకు అన్ని విధాలుగా సహకరిస్తామని, హోర్మోజ్ జల సంధి ద్వారా నౌకల రవాణాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని హామీ ఇచ్చింది. ఈ నిర్ణయంతో భారత్ కు చమురు రవాణాలో అడ్డంకులు తొలగి, సంక్షోభ పరిస్థితులు రాకుండా అడ్డుకట్ట పడనుంది. నిజానికి భారత్ మొదటి నుంచి ప్రపంచంలోని అన్ని దేశాలతోనూ స్నేహంగా ఉంటూ వస్తోంది. గల్ఫ్ యుద్ధం మొదలవడానికి ఇరవై నాలుగు గంటల ముందే ఇజ్రాయెల్ దేశాన్ని భారత ప్రధాని నరేంద్ర మోదీ సందర్శించారు. తాజాగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. మోదీతో ఫోన్లో మాట్లాడారు. రష్యాతో, గల్ఫ్ దేశాలతో భారత్ కు ఉన్న స్నేహ సంబంధాల గురించి ప్రపంచానికంతిటికీ తెలుసు. ట్రంప్ తో మోదీకి ఉన్న స్నేహం దృష్ట్యా ఇరాన్ తో భారత్ సంబంధాలపై కొంత సందేహాలు వ్యక్తమయ్యాయి. కానీ, భారత్ ను తమ మిత్ర దేశంగా ఇరాన్ పేర్కొనడంతో ఈ సందేహాలన్నీ పటాపంచలయ్యాయి.

### షరతులు వర్తిస్తాయి..

ఇరాన్ శత్రు దేశాల జాబితాలో మొదటిగా అమెరికా పేరునే పేర్కొంది. ఆ తరువాత ఇజ్రాయిల్ ను శత్రువుగా పేర్కొంది. వీటితోపాటు యుద్ధానికి పరోక్షంగా సహకరిస్తున్నాయనే ఉద్దేశంతో గల్ఫ్ దేశాలను శత్రువుల జాబితాలో చేర్చింది. ఈ దేశాల నౌకలను ఎట్టి పరిస్థితుల్లో హోర్మోజ్ జల సంధిలోకి అనుమతించబోమని ప్రకటించింది. మిత్ర దేశాల నౌకలకు మాత్రం అనుమతి ఇస్తామని, అయితే ఇందుకు కొన్ని నిబంధలను పాటించాలని తెలిపింది. ఇకపై హోర్ముజ్ జల సంధిలో ప్రయాణించే నౌకలకు టోల్ వసూలు ఉంటుందని ఇరాన్ షరతు విధించబోతోంది.

# బతుకులు బుగ్గి



(మొదటి పేజీ తరువాయి)

బస్సు తెలంగాణలోని జగిత్యాల నుంచి నెల్లూరు జిల్లా కనిగిరికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఘటన జరిగిన సమయంలో బస్సులో 41 మంది ప్రయాణికులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. వీరిలో బస్సు వెనుక భాగంలో ఉన్నవారు బయటకు రాలేక మృతిచెందినట్లు తెలుస్తోంది. ముందు భాగంలో ఉన్నవారు ప్రాణాలతో బయటపడ్డారు. మృతుల్లో కనిగిరి, వింజమూరు, ఉదయగిరి ప్రాంతాలకు చెందిన వారు ఉన్నట్లు సమాచారం. ఘటనాస్థలాన్ని మార్కాపురం జేసీ శ్రీనివాసులు, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పరిశీలించారు. మృతుల వివరాలు.. సీహెచ్ మనోజ్‌కుమార్ (18), వింజమూరు, సీహెచ్ సుజాత (45), వింజమూరు, సీహెచ్ మేఘన (19), వింజమూరు, టి. నరేంద్ర (25), నల్లగొండ్ల, టి. చందన (21), నల్లగొండ్ల, టి. చందు (6), నల్లగొండ్ల , కె. ప్రకాశ్ (17), అయ్యవారిపల్లె, కె.అయ్యన్న (18), (ఎర్రబొట్లపల్లె) వి. గురవయ్య (60), చింతగుంట్ల, కె.అబ్రహం (42), చోడవరం, పి.మహేంద్రరెడ్డి (17), చోడవరం రామచంద్ర ప్రవీణ్ (21), చోడవరం, ఎ.సౌజన్య (22), పెదారికట్ల ఉన్నారు. ఈ ప్రమాదంపై సీఎం చంద్రబాబు,ప్రధాని మోదీ, మంత్రులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బస్సులోని పలువురు ప్రయాణికులు సజీవ దహనం కావడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. జిల్లా అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. తెలంగాణలోనినిర్మల్ నుంచి నెల్లూరుకు ఈ బస్సు వెళుతున్నట్లు అధికారులు తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలన్నారు. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని సీఎం ఆదేశించారు. బస్సు ప్రమాదంపై మంత్రులు నారా లోకేశ్, గొట్టిపాటి రవికుమార్, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, బీసీ జనార్దన్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని చెప్పారు. ప్రకాశం జిల్లా మార్కాపురంలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంపై మంత్రులు అనిత, జనార్ధన్ రెడ్డితో పాటు పోలీసు ఉన్నతాధికారులు, జిల్లా ఎస్పీ, కలెక్టర్‌తో టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ప్రమాదం జరిగిన తీరుపై ప్రాథమిక సమాచారాన్ని ముఖ్యమంత్రికి జిల్లా ఎస్పీ, కలెక్టర్ వివరించారు. ప్రమాద సమయంలో బస్సులో మొత్తం 35 మంది ప్రయాణికులు ఉన్నారని సీఎంకు తెలిపారు. ఈ దుర్ఘటనలో 13 మంది చనిపోయారని, 22 మంది గాయపడి వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని అధికారులు చెప్పారు. వీరిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని ముఖ్యమంత్రికి వివరించారు. హరికృష్ణ ట్రావెల్స్‌కు చెందిన ఈ బస్సు జగిత్యాల నుంచి వస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రమాదంపై డ్రైవర్‌ను విచారించగా.. తన వాహనం స్టీరింగ్ స్టక్ అయ్యిందని చెప్పాడని.. దీనిపై నిజానిజాలను అధికారులు పరిశీలిస్తున్నారని సీఎంకు తెలియజేశారు. బస్సు పూర్తిగా ఆపోజిట్ రూట్‌లో వెళ్లడం వల్లనే ప్రమాదం జరిగినట్లు భావిస్తున్నామని అధికారులు వెల్లడించారు. గాయపడిన వారిలో పరిస్థితి విషమంగా ఉన్నవారిని గుంటూరు ఆసుపత్రికి తరలించే ఆలోచనలో ఉన్నామని సీఎంకు జిల్లా కలెక్టర్ తెలిపారు. బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు, బాధిత కుటుంబాలకు తగిన నష్టపరిహారం చెల్లించాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు.

ఆంధ్రప్రదేశ్‌లోని మార్కాపురం సమీపంలో జరిగిన ప్రమాదం అత్యంత విషాదకరమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఈ క్లిష్ట సమయంలో బాధిత ప్రజలు, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని చెప్పారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని, ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50,000 ఎక్స్ గ్రేషియా పీఎంఎన్‌ఆర్‌ఎఫ్ నుంచి అందిస్తామని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. ఈ మేరకు పీఎంఓ కార్యాలయం ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది.

# కవిత కొత్త పార్టీ తెలంగాణ ప్రజా జాగృతి

(మొదటి పేజీ తరువాయి)

తన రాజకీయ ప్రస్థానానికి పునాది వేసిన నిజామాబాద్ వేదికగానే ఈ కీలక నిర్ణయాన్ని వెల్లడించబోతున్నారు. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని నిజామాబాద్‌లోని జాగృతి కార్యాలయంలో నిర్వహించే అధికారిక సమావేశంలో 'తెలంగాణ ప్రజా జాగృతి' పేరుతో కొత్త పార్టీని ఆమె ప్రకటించనున్నారు. పార్టీ ఆవిర్భావ వేడుకల తేదీని కూడా అదే వేదిక నుంచి వెల్లడించేందుకు సర్వం సిద్ధమైంది. రాబోయే నెలలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో పార్టీ జెండా, అజెండా , పార్టీ గుర్తును ప్రజల ముందుకు తీసుకురావాలని కవిత భావిస్తున్నారు. ఈ పార్టీ ఆవిర్భావ వేడుకల్లో పెద్ద ఎత్తున చేరికలు ఉండేలా ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేశారు. కేవలం పార్టీ ప్రకటనకే పరిమితం కాకుండా, కవిత రాబోయే ఎన్నికల్లో ఏ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారనే అంశంపై కూడా ఈ సమావేశంలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. గతంలో నిజామాబాద్ ఎంపీగా ఐదేళ్ల పాటు పనిచేసిన అనుభవం ఉండటంతో, అదే పార్లమెంట్ పరిధిలోని బోధన్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆమె బరిలోకి దిగుతారని రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది.

కవిత ఈ కొత్త ప్రస్థానాన్ని ప్రారంభించాలని నిర్ణయించుకోవడంతో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలలో ఒక్కసారిగా గుబులు మొదలైంది. ముఖ్యంగా బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ వంటి నేతలు కవిత నిర్ణయంతో ఆందోళన చెందుతున్నట్లు తెలుస్తోంది. కవిత వెంట ఎంతమంది కీలక నేతలు నడుస్తారు, ఎంతమంది మాజీ ఎమ్మెల్యేలు ఆమె పార్టీలో చేరతారనేది ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. తెలంగాణలో మూడో ప్రత్యామ్నాయంగా ఎదిగే లక్ష్యంతో వస్తున్న ఈ కొత్త పార్టీ, భవిష్యత్తులో రాష్ట్ర రాజకీయ సమీకరణాలను ఏ విధంగా మారుస్తుందో వేచి చూడాలి.

# ఏప్రిల్ 2నుంచి 5 మండలాల్లో ఇంటిగ్రేటెడ్ భూభారతి

హైదరాబాద్:తెలంగాణ భూపరిపాలనలో సరికొత్త శకం ఆరంభం కాబోతోందని గత ప్రభుత్వ హయాంలో ధరణి తెచ్చిన చిక్కుముడులను విప్పుతూ, రైతులకు అత్యంత పారదర్శకంగా, సులభతరమైన సేవలు అందించడమే లక్ష్యంగా కొత్తగా రూపొందించిన ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్ ( ఇంటిగ్రేటెడ్ డిజిటల్ ల్యాండ్ రికార్డ్స్ మేనేజిమెంట్ సిస్టమ్) ను ఏప్రిల్ 2వ తేదీ నుంచి ఐదు మండలాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. గురువారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో రెవెన్యూ, సర్వే, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ , ఎన్ఐసి అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి ఆలోచన మేరకు తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా భూపరిపాలన సేవలను మరింత వేగవంతంగా అందించడానికి రెవెన్యూ. స్టాంప్స్/ రిజిస్ట్రేషన్ , సర్వే విభాగాలను ఒకే గొడుగు కిందకు తెస్తూ భూభారతి పోర్టల్‌ను అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి భూలావాదేవీ వివరాలు కనిపించేలా పారదర్శకంగా ఈ పోర్టల్‌ను రూపొందించినట్లు వెల్లడించారు. ఈ ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్ ను నారాయణపేట జిల్లా కొస్గి, రంగారెడ్డి జిల్లా అమన్‌గల్, సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి, ఖమ్మం జిల్లా కుసుమంచి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలాల్లో వచ్చేనెల 2వ తేదీ నుంచి ప్రయోగాత్మకంగా అమలు చేస్తామని తెలిపారు. ఈ పైలట్ మండలాల్లో మెరిట్-డీమెరిట్ లను క్షుణ్ణంగా పరిశీలించి వాటికి అవసరమైన మార్పులు చేర్పులు చేసి రెండవ దశలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అమలు




చేస్తామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని అలాగే ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో కలిపి భూభారతి పోర్టల్‌ను కూడా తీసుకురావడం జరిగిందన్నారు. భూభారతి చట్టంలో పేర్కొన్నవిధంగా వ్?వసాయ భూములకు సంబంధించి క్రయ విక్రయదారులకు ఇబ్బంది లేకుండా రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే మ్యాపును జతపరచే నిబంధనను ఈ ఐదు మండలాల్లో అమలు చేస్తున్నట్లు వెల్లడించారు.తద్వారా రాష్ట్రంలో భూవివాదాలకు పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ ఐదు మండలాల్లో ప్రతి సర్వే నెంబరుకు ఆధార్ నెంబర్ మాదిరిగానే భూధార్ నెంబర్‌ను కూడా ఇస్తామని తెలిపారు. ఇప్పటికే ప్రయోగాత్మకంగా నక్షాలేని ఐదు గ్రామాల్లో రీసర్వే నిర్వహించి భూధార్ నెంబర్‌ను కేటాయించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నాకూడా ప్రజా కోణంలోనే ఉంటుందన్నారు. ఒక క్లిక్ తో రైతులకు సంబంధించిన భూముల పూర్తి సమాచారం లభించేలా చాలా సులువుగా, సులభతరంగా ఉండేలా ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్‌ను రూపొందించామని ఆధార్ నెంబర్‌తో అనుసంధానమైన మొబైల్ నెంబర్ ద్వారా లాగిన్ అయిన వెంటనే కావలసిన సమాచారం లభిస్తుందన్నారు.

# చిన్నారులకు నాణ్యమైన విద్య.. పోషకాహారం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి తో ప్రముఖ ఆర్థికవేత్త కార్తీక్ మురళీధరన్ గురువారం భేటీ అయ్యారు. రాష్ట్ర శాసనమండలి హాల్‌లో గురువారం జరిగిన సమావేశంలో పలు అంశాలపై వారు చర్చించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో 0–10 ఏళ్లలోపు పిల్లల్లో పోషకాహారం లోపం.. విద్యాభ్యాసన స్థాయి సామర్థ్యలోపాలకు సంబంధించి పలు నివేదికలను కార్తీక్ మురళీధరన్ సీఎం దృష్టికి తీసుకువచ్చారు. చిన్న వయస్సులో పోషకాహారం లోపంతో భవిష్యత్‌లో తలెత్తే ఆరోగ్య సమస్యలు.. ప్రాథమిక స్థాయిలో సరైన బోధన లభించకపోతే విద్యార్థి భావి జీవితంలో పడే మానసిక వేదనను ఆయన తెలియజేశారు. వాటిని అధిగమించడానికి తీసుకోవాల్సిన అంశాలను ఆయన సీఎంకు సూచించారు. ఆయా అంశాలపై తాము ఇప్పటికే ప్రత్యేక శ్రద్ధ పెట్టామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంతో పాటు అల్పాహారం పెట్టేందుకు బ్జడెట్ లో కేటాయింపులు చేసినట్లు వివరించారు. అంగన్‌వాడీల్లో కార్యకర్తలు, ఆయాలతో పాటు పోషకాహారం అందజేసేందుకు అదనంగా మరొకరిని నియమించాలని కార్తీక్ మురళీధరన్ సూచించారు. అంగన్‌వాడీల్లో పిల్లలకు పోషకాహారం అందజేసేందుకు పోషణ సఖి పేరుతో మరొకరిని నియమించేందుకు అవకాశం ఉందని అధికారులు తెలియజేశారు. కార్తీక్ మురళీధరన్ సూచించే అంశాలను కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (క్యూర్) పరిధిలోని 29 స్కూల్ కాంప్లెక్స్‌ల పరిధిలో ప్రయోగాత్మకంగా అమలు చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని సీఎం అధికారులకు సూచించారు. కార్తీక్ మురళీధరన్‌తో సమన్వయం చేసుకొని ఈ అంశంపై ప్రత్యేక నివేదిక రూపొందించి సమర్పించాలని సీఎం అధికారులను ఆదేశించారు. సమీక్షలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ వి.శేషాద్రి, సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, ప్రణాళిక శాఖ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్, సెర్ప్ సీఈవో దివ్య, డిప్యూటీ సీఎం కార్యదర్శి కృష్ణభాస్కర్, మహిళా, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ శ్రుతి ఓజా, పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు పాల్గొన్నారు.

# కడియం , సంజయ్‌లపై విచారణ

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: పార్టీ మారలేదని పేర్కొంటున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, సంజయ్‌ల వ్యవహారంపై హైకోర్టులో విచారణ జరిగింది. ఈ కేసులో ఇద్దరు ఎమ్మెల్యేలతో పాటు అసెంబ్లీ స్పీకర్‌కు కోర్టు నోటీసులు జారీ చేసింది. ఇటీవల కడియం శ్రీహరి, సంజయ్ పార్టీ మారలేదని అసెంబ్లీ స్పీకర్ తీర్పు ఇచ్చిన సంగతి తెలిసిందే.అయితే, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు జగదీశ్వర్ రెడ్డి, కెపి వివేకానంద స్పీకర్ తీసుకున్న నిర్ణయాన్ని సవాల్ చేస్తూ హైకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో కడియం శ్రీహరి, సంజయ్‌లకు కౌంటర్ దాఖలు చేయాలని కోర్టు ఆదేశించింది. ఇప్పటికే ఈ వ్యవహారం రాజకీయంగా చర్చనీయాంశంగా మారగా, కోర్టు విచారణపై అన్ని వర్గాల్లో ఆసక్తి నెలకొంది. తదుపరి విచారణను వచ్చే

నెల 16వ తేదీకి వాయిదా వేసింది.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శనివారం 27-3-2026


# క్యాతనపల్లిలో ఫ్లెక్సీల యుద్ధం..

## కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటాపోటీ రాజకీయం.... అధికారుల మౌనం వెనుక ఆంతర్యమేమిటి?

**రామకృష్ణాపూర్ మార్చి 26 (క్రైమ్ మిర్రర్):** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో రాజకీయ పార్టీల మధ్య 'ఫ్లెక్సీ' యుద్ధం తారాస్థాయికి చేరింది. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల నాయకులు పోటాపోటీగా నిబంధనలకు విరుద్ధంగా పట్టణమంతా ఫ్లెక్సీలతో నింపేస్తున్నారు. మున్సిపల్ నిబంధనలు గాలికి ఎగిరిపోతుంటే, అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తుండటంపై స్థానికులు మండిపడుతున్నారు.





**ఎక్కడ చూసినా అక్రమ ఫ్లెక్సీలే..**

పట్టణంలోని ప్రధాన కూడళ్లు, విద్యుత్ స్తంభాలు, డివైడర్లు అనే తేడా లేకుండా ఎక్కడ పడితే అక్కడ విచ్చలవిడిగా ఫ్లెక్సీలు వెలుస్తున్నాయి. మున్సిపాలిటీ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా, ఫీజులు చెల్లించకుండానే ఈ ఫ్లెక్సీలు పెడుతున్నారనే విమర్శలు ఉన్నాయి. భారీ ఫ్లెక్సీల వల్ల వాహనదారులకు రోడ్లపై మలుపులు కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ఒకరి కంటే మరొకరు పెద్ద ఫ్లెక్సీలు కట్టాలనే ఆరాటంలో పట్టణ రూపురేఖలను మార్చేస్తున్నారు.

**మున్సిపల్ యంత్రాంగం ఉందా? లేదా?**

పట్టణంలో ఇంత జరుగుతున్నా మున్సిపల్ అధికారులు కనీసం కన్నెత్తి చూడకపోవడం వెనుక ఆంతర్యమేమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ?అధికార పార్టీ భయమో లేక ప్రతిపక్షాల ఒత్తిడో తెలియదు కానీ, మున్సిపల్ ఆఫీస్ అసలు పని చేస్తోందా లేదా అనే అనుమానం కలుగుతోంది అని పుర ప్రజలు వాపోతున్నారు. ?అక్రమ ఫ్లెక్సీలను తొలగించాల్సిన బాధ్యత ఉన్న మున్సిపల్ సిబ్బంది, రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి మౌనంగా ఉంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**ఫ్లెక్సీకి రక్షణగా పోలీసులు**

సాధారణంగా ప్రజల రక్షణ కోసం, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం పోలీసులు రోడ్లపై ఉంటారు. కానీ, క్యాతనపల్లిలో మాత్రం సీన్ రివర్స్ అయింది. అధికార పార్టీకి చెందిన ఒక మంత్రిగారి ఫ్లెక్సీకి ఎక్కడ నష్టం వాటిల్లుతుందోనని, గత మూడు రోజులుగా రేయింబగళ్లు పోలీసులు అక్కడ కాపలా కాస్తుండటం గమనార్హం. ?ఈ వింత డ్యూటీకి సంబంధించిన ఫోటోలు, వీడియోలు గత మూడు రోజులుగా సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. ఫ్లెక్సీల రక్షణకు ప్రాధాన్యత ఇవ్వడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నిఘా నేత్రాలు పని చేసే చోట ఫ్లెక్సీల చిచ్చు పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కినా, కంప్లైంట్లు ఇచ్చినా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి.

**తక్షణ చర్యలు అవసరం:**

తక్షణమే మున్సిపల్ కమిషనర్ ఉన్నతాధికారులు స్పందించి, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఫ్లెక్సీలను తొలగించాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై జరిమానాలు విధించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో క్యాతనపల్లి మున్సిపాలిటీ కేవలం 'ఫ్లెక్సీల అడ్డా'గా మారిపోయే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.



## సాంబశివుడి వర్ధంతి సందర్భంగా పండ్ల పంపిణీ కార్యక్రమం


### పంపిణీ చేసిన బందారపు నవీన్ గౌడ్

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని టేకుల సోమవారం గ్రామంలో మాజీ మావోయిస్టు బిఆర్ఎస్ మాజీ పొలిట్ బ్యూరో సభ్యుడు కూనపురి ఐలయ్య ఆలియాస్ సాంబశివుడు 15 వ వర్ధంతి సందర్భంగా ఆయన అభిమాని బంధారపు నవీన్ గౌడ్ గురువారం టేకుల సోమారం గ్రామంలో గల సాధన మానసిక వికలాంగుల సేవ సంస్థలో ఉన్న మానసిక వికలాంగులకు పండ్లు బ్రెడ్లు బిస్కెట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు.

## అడ్డగోలుగా గ్యాస్ సిలిండర్లు రేట్లు పెంచి అమ్ముతున్న గ్యాస్ ఏజెన్సీలు

### తక్షమే చర్యలు తీసుకోవాలని ఆర్డీవో కార్యాలయంలో మెమొరాండం అందజేయడం

### కిసాన్ మోర్చ మాజీ రాష్ట్ర కార్యదర్శి కనగాల నారాయణ



**కోదాడ మార్చి 26 (క్రైమ్ మిర్రర్) :** కోదాడ: గ్యాస్ సిలిండర్లపై ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే అధికంగా ధరలు వసూలు చేస్తున్నారని గుర్తించిన నేపథ్యంలో మరియు టిఫిన్ సెంటర్ల, హోటల్ యజమానులు దీనిని ఆసరా చేసుకుని టిఫిన్ ధరలను పెంచడం జరిగింది. కృతిమ కొరతను సృష్టించిన గ్యాస్ ఏజెన్సీల వారు గ్యాస్ ను అక్రమంగా బ్లాక్ మార్కెట్ లో అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ఈ సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ కిసాన్ మోర్చ మాజీ రాష్ట్ర కార్యదర్శి కనగాల నారాయణ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయంలో ఏఓ సతీష్ కు మెమొరాండం అందజేయడం జరిగింది.ప్రజలకు అవసరమైన గృహ వినియోగ గ్యాస్‌పై అధిక ధరలు వసూలు చేయడం వలన సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా మధ్యతరగతి మరియు పేద వర్గాలపై ఈ అదనపు భారం మరింత ప్రభావం చూపుతోంది. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని, సంబంధిత గ్యాస్ ఏజెన్సీలపై తగిన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే గ్యాస్ సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని మెమొరాండం ఇచ్చాము. ఈ కార్యక్రమంలో బిజేపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



## వాయిల్లపల్లి సంత (అంగడి) వేలంపాట

**సంస్థాన్ నారాయణపూరశీ, మార్చి 26(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూరశీ మండలంలోని వాయిల్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ప్రతి శనివారం రోజున నిర్వహించే ఆవులు, మేకలు, కూరగాయలు, చిరు దుకాణాల సంత (అంగడి)వేలంపాట మంగళవారం రోజున అనగా తేదీ 31 మార్చ్ 2026 ఉదయం 10.30 గంటలకు మండల పంచాయతీ అధికారి కే నరసింహారావు, సర్పంచ్ అయితరాజు సరళ చంద్రయ్య అధ్యక్షతన గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించడం జరుగుతుంది . కావున వేలం పాటలో పాల్గొనేవారు పదివేల రూపాయలు (10,000/-) డిపాజిట్ గా గ్రామపంచాయతీ యందు చెల్లించి రసీదు తీసుకోగలరు. డిపాజిట్ చెల్లించిన వారిని మాత్రమే వేలంపాటలో అనుమతించడం జరుగుతుంది.

**సంప్రదించవలసిన ఫోన్ నెంబర్:**

**9346674443**

**పంచాయతీ కార్యదర్శి**

**వాయిల్లపల్లి , నారాయణపురం మండలం**

## జిల్లాలో ఇంధన కొరత లేదు -- వదంతులను నమ్మవద్దు

### అడిషనల్ కలెక్టర్ మాధురి, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్





సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 26: జిల్లాలో పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ వంటగ్యాస్‌కు ఎలాంటి కొరత లేదని జిల్లా అధికారులు స్పష్టం చేశారు. వదంతులను నమ్మి ప్రజలు ఆందోళన చెందవద్దని, అవసరానికి మించి ఇంధనాన్ని కొనుగోలు చేయడం లేదా నిల్వచేయడం నివారించాలని సూచించారు. అడిషనల్ కలెక్టర్ మాధురి గురువారం కలెక్టరేట్‌లో పౌర సరఫరాల శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి ఇంధన నిల్వలపై సమీక్షించారు. జిల్లాలో ఇంధన నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, పెట్రోల్ బంక్‌లు, గ్యాస్ ఏజెన్సీలకు సరఫరాలు యథావిధిగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఇటీవల పెట్రోల్ బంక్‌ల వద్ద కనిపిస్తున్న క్యూలను చూసి కొరత ఉందనే తప్పుడు ప్రచారం జరుగుతోందని పేర్కొన్నారు. జిల్లాలో సాధారణంగా రోజుకు 10 వేల ఎల్పీజీ సిలిండర్ల బుకింగ్స్ ఉండగా, వదంతుల ప్రభావంతో అవి 16 వేల వరకు పెరిగినట్లు తెలిపారు. అయినప్పటికీ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేదని స్పష్టం చేశారు. పెట్రోల్, డీజిల్‌ను కంటైనర్లలో నిల్వ చేయడం చట్టవ్యతిరేకమని హెచ్చరించారు.ఇక జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ కూడ వదంతులను నమ్మవద్దని సూచిస్తూ, సోషల్ మీడియాలో తప్పుడు సమాచారం ప్రచారం చేసే వారిపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు తెలిపారు. ఇంధనాన్ని అక్రమంగా నిల్వ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు అనుమానాస్పద సమాచారాన్ని గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, బాధ్యతాయుతంగా వ్యవహరించి శాంతి భద్రతలకు సహకరించాలని అధికారులు ప్రజలను కోరారు.


## శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలకి శ్రీ రామ నవమి శుభాకాంక్షలు..





శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ : శ్రీ రామనవమి పర్వదినం సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలకి , అధికారులకి, అనధికారులకి, పాత్రికేయ మిత్రులకి కొండాపూర్ డివిజన్ శ్రీ రామ్ నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బలరాం యాదవ్, సందీప్ యాదవ్ లు శేరిలింగంపల్లి నియోజక వర్గం ప్రజలకి శ్రీ రామ నవమి శుభాకాంక్షలు తెలియజేసారు.

## రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టముగా తీసుకున్న ప్రజా పాలన



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి:** నేలకొండపల్లి డాక్టర్. ఆర్. శ్రావణ్ కుమార్ వైద్యాధికారి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా తీసుకున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగముగా ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించబడును. ఈ మెగా హెల్త్ క్యాంపు కి ప్రముఖ వైద్యులు డాక్టర్ సునీల్ జనరల్ మెడిసిన్ డాక్టర్ సూర్యశారద స్త్రీ ప్రత్యేక వైద్య నిపుణులు, డాక్టర్ పాషా పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ పావని నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ రుష్మిత ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ ఎస్టి. రాణి దంత వైద్య నిపుణులు అందరూ అందుబాటులో ఉండి ఉచిత వైద్య శిబిరం నిర్వహించి అవసరమైన వారికి అందరికీ అన్ని పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం జరుగుతుంది. కనుక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చెరువుమాదారం పరిధిలో ఉన్న ప్రజలందరూ ఈ సదవ కాశాన్ని వినియోగించుకో వలసిందిగా కోరుతున్నారు.

## హత్య కేసులో ఇద్దరు రౌడీషీటర్లకు జీవిత ఖైదు

### క్రిమినల్ కార్యక్రమాలో పాల్గొంటే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవు : ఇన్స్పెక్టర్ సుధాకర్





బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) 14 సంవత్సరాల బాలుని హత్య చేసిన ఇద్దరు రౌడీషీటర్లకు రంగారెడ్డి జిల్లా అదనపు జిల్లా సెషన్ న్యాయమూర్తి జీవిత ఖైదీతో పాటు ఒక్కొక్కరికి 500 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. 2019 జులై 19న షాహిన్ నగర్ బిస్మిల్లా కాలనీకి చెందిన షేక్ ఓవైస్, వయస్సు 27 సంవత్సరాలు, చార్మినార్ కు చెందిన సయ్యద్ జాఫర్ అలీ, వయస్సు 25, శత్రుత్వంతో సుల్తాన్ పూర్ గ్రామ శివారులో మొహమ్మద్ మూసా అనే 14 ఏళ్ల బాలుడిని హత్య చేయడం జరిగిందని, కోర్టు విచారణలో నిందితులుగా తేలడంతో ఇద్దరు రౌడీషీటర్లకు జీవిత ఖైదీతో పాటు ఇరువురికి 500 రూపాయల విధించడం జరిగిందని బాలాపూర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సుధాకర్ ఒక ప్రకటనలో తెలపడం జరిగింది.

GHMC
hmda
Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

# సింగరేణి ఆసుపత్రిలో 'కార్ల' వ్యాపారం

## వైద్యం మర్చి.. ప్రైవేట్ ప్రచారంలో మునిగిన సిబ్బంది



**రామకృష్ణాపూర్ మార్చి 26 (క్రైమ్ మిర్రర్):** అది రోగుల ప్రాణాలు కాపాడాల్సిన పవిత్రమైన ఆసుపత్రి ఆవరణ.. కానీ అక్కడ కనిపించిన దృశ్యం చూస్తే ఎవరైనా ముక్కున వేలేసుకోవాల్సిందే! సింగరేణి నిబంధనలను తుంగలో తొక్కి, విధులను గాలికొదిలేసి, ఒక ప్రైవేట్ కార్ల కంపెనీకి 'బ్రాండ్ అంబాసిడర్'లా మారిపోయారు రామకృష్ణాపూర్ సింగరేణి ఏరియా ఆసుపత్రి డి.వై.సి.ఎం.ఓ మధు కుమార్. వివరాల్లోకి వెళితే ?జిల్లా కేంద్రానికి చెందిన ఒక కార్ల సంస్థ తమ ఎలక్ట్రికల్ కారును ప్రమోట్ చేసుకోవడానికి ఏకంగా రామకృష్ణాపూర్ సింగరేణి ఆసుపత్రినే వేదికగా చేసుకుంది. విస్తుపోయే విషయం ఏమిటంటే, రోగులకు సేవలు అందించాల్సిన డ్యూటీ సమయంలో, తెల్ల బట్టలు వేసుకున్న సిబ్బందితో కలిసి సదరు అధికారి కారును ప్రారంభించారు. అసలు ఆసుపత్రి ఆవరణలో ఇలాంటి వాణిజ్య కార్యక్రమాలకు అనుమతి ఇచ్చే హక్కు ఎవరిచ్చారు? ఇది సింగరేణి సంస్థా గత క్రమశిక్షణను అపహాస్యం చేయడం కాదా? ?కార్మికులు, వారి కుటుంబ సభ్యులు వైద్యం కోసం గంటల తరబడి వేచి చూస్తుంటే, ఉన్నత స్థాయి అధికారి హోదాలో ఉన్న వ్యక్తి ఒక ప్రైవేట్ షోరూం సిబ్బందితో కలిసి ఫోటోలకు పోజులివ్వడం ఏ రకమైన విధి నిర్వహణ అని కార్మిక లోకం ప్రశ్నిస్తోంది.

**హద్దులు దాటిన హంగామా**

కేవలం కారును ప్రారంభించడమే కాదు.. ఆసుపత్రి ఆవరణలోనే కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకోవడం పరాకాష్టకు చేరింది. సదరు కార్ల సంస్థ ప్రతినిధులు అధికారికి శాలువా కప్పి ఘనంగా సత్కరించడం చూస్తుంటే, ఇది ఆసుపత్రా లేక ప్రైవేట్ ఈవెంట్ మేనేజ్‌మెంట్ సెంటరా అన్న అనుమానం కలుగుతోంది.

**ఇదేం క్రమశిక్షణ?**

ఈ తతంగాన్ని చూసి కార్మికులు విస్తుపోతున్నారు. మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఈ వ్యవహారంపై తక్షణమే స్పందించాలని డిమాండ్ చేస్తున్నారు. తమ విధులను పక్కన పెట్టి, ప్రైవేట్ సంస్థల ప్రచారంలో మునిగితేలుతున్న సదరు అధికారిపై, కార్యక్రమంలో పాల్గొన్న ఆసుపత్రి సిబ్బంది పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. యాజమాన్యం కళ్ళు కప్పి ఇంతటి బరితెగింపుకు పాల్పడిన అధికారులపై విచారణ జరిపించి ?వైద్యం వెలవెల.. ప్రైవేట్ షోరూం కళకళ! సింగరేణి ఆసుపత్రిలో జరుగుతున్న ఈ దారుణంపై యాజమాన్యం సమాధానం చెప్పాలని కార్మికులు ఒకరితో మరొకరు బాహుబాటంగానే చర్చించుకుంటున్నారు.

# హైడ్రా అధికారులు చెరువులను కాపాడాలి

**లక్ష్మీగూడ చెరువుల పరిరక్షణ సమితి అధ్యక్షులు అడికే మహేందర్**

గండిపేట(క్రైం మిర్రర్): హైడ్రా అధికారులు చెరువుల పరిరక్షణపై ప్రత్యేక చర్యలు తీసుకోని కాపాడాలని లక్ష్మీగూడ చెరువుల పరిరక్షణ సమితి అధ్యక్షులు అడికే మహేందర్ అన్నారు. ఈ మేరకు గురువారం హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్తాపూర్ సర్కిల్ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ లక్ష్మీగూడ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 53లో బుల్‌బుల్ కుంట చెరువు విస్తీర్ణం 10 ఎకరాల 12 గుంటలు ఉందన్నారు. ఈ చెరువుకు ప్రభుత్వం తరఫున 1.60 కోట్ల అభివృద్ధి కోసం మంజూరు చేశారన్నారు. పనుల్లో భాగంగా రెండు నెలల వరకు పనులు జరిగాయి తర్వాత పని ఆపేసి సంవత్సరం గడుస్తున్న ఇప్పటి వరకు ఎలాంటి పనులను చేయలేదన్నారు. విషయం ఏమి చెప్పడం లేదు చుట్టు పక్కల చెరువులకు ఎలాంటి కంచ లేకపోవడంతో చుట్టూ కొంత మంది వ్యక్తులు ఇస్‌మెటల్ పోస్తున్నారు. అలాగే చెత్తాచెదారం, ?ర్డై నేజీ నీటితో నిండిపోయి దోమలు చుట్టు పక్కల ప్రాంతాల ప్రజల మీద స్వైర విహారం చేస్తున్నాయన్నారు. సజర్వే నెంబర్ 103 మద్దికుంట చెరువు పూర్తిగా ?ర్డై నేజీతో అలాగే చెత్తాచెదారంతో నిండి రోడ్డు పక్కన నుంచి పోయేవారికి దుర్గంధ భరితంగా తయారైందన్నారు. కంచ లేకపోవడంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ రెండు చెరువులని సందర్శించి ఇక్కడ చెరువులని ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి పనులను చేయాలన్నారు.

# ప్రజలు ఆరోగ్యాలపై శ్రద్ధ వహించాలి: డిఎంహెచ్‌వో లలితకుమారి





**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రజలు తమ ఆరోగ్యాలపై శ్రద్ధ వహించాలని డిఎంహెచ్‌వో లలితకుమారి తెలిపారు. గురువారం గండిపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజలకు, కార్మికులకు వైద్య సేవలు చేశారు. టీబీ ముక్త్ భారత్ అభియాలో భాగంగా టీబీ టెస్ట్, చెస్ట్ ఎక్స్‌రే, హెచ్‌బీ టెస్ట్, ఎన్‌సిడి టెస్ట్ తదితర పరీక్షలను నిర్వహించారు. అసవరం ఉన్న వారికి ఉచితంగా మందులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ సుష్మా, మాజీ కౌన్సిలర్ గణేష్, టిబి సూపర్‌వైజర్ రెహమాన్, హెచ్‌ఈవో సల్మాన్, ఎస్.ఎన్.రాంరెడ్డి, టిబి సూపర్‌వైజర్ అర్చన, హెచ్‌వి మధుబాబు, ఏఎన్‌ఎంలు లక్ష్మి, సుజాత, ఎల్‌టీ స్వప్న, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# పుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు



గండిపేట(క్రైం మిర్రర్): ప్రజలకు ఇబ్బందిగా మారుతున్న పుట్‌పాత్ ఆక్రమణలను తొలగించడం జరుగుతుందని అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య తెలిపారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి నుంచి ఆరాంఘర్ వెళ్లే దారిలో రోడ్డుకు ఇరువైపులా పుట్‌పాత్‌ల ఆక్రమించి ఏర్పాటు చేసిన నిర్మాణాలపై జీహెచ్‌ఎంసీ అధికారులు, హైడ్రా అధికారులతో కలిసి ఫుట్ పాత్ ఆక్రమణలను కూల్చివేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# పద్దులపై చర్చలకు బదులు గొప్పలా?

మహిళా శిశు సంక్షేమం పంచాయతీరాజ్ పద్దులపై జరుగుతున్న చర్చ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడారు. పెళ్లయి బిడ్డ సంకలోకి వచ్చినా కల్యాణ లక్ష్మి చెక్కు అందలేదు' అని ఎమ్మెల్యే సునీత చేసిన వ్యాఖ్యలు వాస్తవమైతే, ఆ ఆలస్యానికి గల కారణాలను ప్రభుత్వం ఖచ్చితంగా పరిశీలిస్తుందన్నారు. సాధారణంగా కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీలో ప్రభుత్వం వైపు నుంచి ఎలాంటి జాప్యం జరగడం లేదు. ఒకవేళ ఎక్కడైనా ఆలస్యం జరిగితే అది ఎమ్మెల్యే సంతకం లేకపోవడం వల్లో, దరఖాస్తు చేయడంలో జాప్యం వల్లో లేదా సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వల్లో జరిగి ఉండవచ్చు. దీనిపై పూర్తి వివరాలను సభ ముందు ఉంచుతాం అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మిషన్ భగీరథ పథకాన్ని ప్రజలకు నీళ్లు ఇవ్వడం కోసం తెచ్చిందా? లేక పైపుల కంపెనీల ప్రయోజనం కోసం తెచ్చిందా అని అన్నారు. ఈ పథకం కోసం దాదాపు రూ. 40 వేల కోట్లకు పైగా నిధులు ఖర్చు చేసి, లక్షా 23 వేల కిలోమీటర్ల మేర పైపులు వేశామని లెక్కలు చెప్పారు. కానీ ఎక్కడో దూరం నుంచి నీళ్లు తెచ్చి, ఫిల్టర్ చేసి పంపిణీ చేసే విధానం క్షేత్రస్థాయిలో ఎక్కడా సక్రమంగా అమలు కాలేదన్నారు. తెలంగాణలోని ఏ జిల్లాలో కూడా మిషన్ భగీరథ సక్రమంగా పనిచేయడం లేదు. ఎక్కడ చూసినా పైపుల లీకేజీలు, పగిలిన పైపులతో నీరు వృథా అవుతోంది కానీ ప్రజలకు మాత్రం అందడం లేదన్నారు. ఖమ్మం జిల్లా కొణిజర్ల నుంచి ఎర్రుపాలెం వరకు వేసిన పైప్‌లైన్ ద్వారా సరిగ్గా నీరు అందిన పరిస్థితి లేదు. కేవలం లీకేజీలు, మరమ్మతులతోనే కాలం గడుస్తోంది.

కొత్త పథకం పేరుతో స్థానిక నీటి వనరులను నిర్లక్ష్యం చేయడమే కాకుండా, అప్పటికే పనిచేస్తున్న పాత నీటి పథకాలకు తాళాలు వేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేశారని మండిపడ్డారు. మిషన్ భగీరథ పనితీరుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సిద్ధమైతే ఒక కమిటీ వేద్దాం. ఊరూరా తిరిగి నీటి పంపిణీ ఎలా జరుగుతుందో, క్షేత్రస్థాయి వాస్తవాలు ఏంటో ప్రత్యక్షంగా పరిశీలిద్దాం అన్నారు. ప్రతిపక్ష నేతలు సభను, ముఖ్యమంత్రిని మరియు మంత్రులను గౌరవించి మాట్లాడాలి. సభా మర్యాదలను పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించడం అవసరం అని గుర్తు చేశారు.

# ఇరాన్‌కు మరోమారు ట్రంప్ వార్నింగ్

ఒప్పందం విషయంలో మరీ ఆలస్యం చేస్తే పరిస్థితులు తీవ్రంగా మారిపోతాయని హెచ్చరించారు. అమెరికాతో ఒప్పందం కోసం ఒకవైపు ప్రయత్నిస్తూనే, బయటకు మరోలా మాట్లాడుతోందని ఇరాన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరీ ఆలస్యం కాకముందే సీరియస్‌గా వ్యవహరించడం మంచిదని హితవు పలికారు.'ఇరాన్ మిలిటరీ పూర్తిగా నాశనమైంది. తిరిగి పుంజుకునే అవకాశం లేదు. దీంతో వారు ఒక ఒప్పందం కోసం మమ్మల్ని వేడుకుంటున్నారు. మరోవైపు మా ప్రతిపాదనలను పరిశీలిస్తున్నామని చెబుతున్నారు. వారు చాలా తప్పు చేస్తున్నారు. మరీ ఆలస్యం కాకముందే వారు ఒక నిర్ణయం తీసుకుంటే మంచిది. ఆలస్యమైతే వెనక్కి తిరిగి చూసే ప్రసక్తే లేదు. పరిస్థితులు తీవ్రంగా ఉంటాయి' అని తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ ద్వారా హెచ్చరించారు. అమెరికాతో చర్చల పట్ల ఇరాన్ భిన్నంగా ప్రకటనలు చేస్తోంది (ఎసజీని జా ఇనీన్గా÷తిఇబి). ఘర్షణలు ముగించేందుకు చర్చలు జరిపే ఉద్దేశం ఉద్దేశం తమకు లేదని, అమెరికా ప్రతిపాదనలను పరిశీలిస్తున్నామని ఇరాన్ విదేశాంగ మంత్రి వ్యాఖ్యానించారు. అమెరికాతో చర్చలు జరుగుతున్న సమయంలో పశ్చిమాసియా దేశాలపై ఇరాన్ దాడులకు పాల్పడుతోంది.





క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
6 శనివారం 27-3-2026

# జిల్లాలో పెట్రోల్,డీజిల్, వంట గ్యాస్ కొరత లేదు



**సోషల్ మీడియాలో తప్పుడు వార్తలను నమ్మవద్దు...**

**భయాందోళనలతో ఇంధనాన్ని కొనుగోలు చేయవద్దు....**

**జిల్లా రెవెన్యూ ఆదనపు కలెక్టర్ వెంకారెడ్డి**

**యాదాద్రి జిల్లా,మార్చి 26, క్రైమ్ మిర్రర్:** జిల్లాలో పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ కొరతలేదని భయాందోళనలతో కొనుగోలు చేయవద్దని రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి జిల్లాలోని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.గురువారం రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి తన ఛాంబర్ లో జిల్లాలోని సేల్స్ ఆఫీసర్స్,పెట్రోల్ బంకుల యజమానులతో సమావేశంను నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకారెడ్డి మాట్లాడుతూ ..జిల్లాలో ఎక్కడ కూడా నో - స్టాక్ బోర్డులు పెట్టకూడదని, ముందస్తు స్టాక్ బుకింగ్ చేసుకోవాలని, స్టాక్ 24 గంటలలో డెలివరీ చేయాలని సేల్స్ ఆఫీస్సర్లకు సూచించారు. అంతేకాకుండా పెట్రోల్ బంకులలో మౌలిక సదుపాయాలు ఉండాలని ఆదేశించారు. జిల్లాలో ఎక్కడా కూడా పెట్రోల్, డీజిల్ లేదా వంట గ్యాస్ కొరత లేదన్నారు.ఆయిల్ రిఫైనరీల నుండి స్థానిక డిపోల వరకు ఇంధన సరఫరా యంత్రాంగం పూర్తిగా, సక్రమంగా పని చేస్తుందన్నారు. జిల్లా ప్రజల రోజువారీ అవసరాలను తీర్చడానికి సరిపడా ఇంధన నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.కొన్ని పెట్రోల్ బంకులలో తాత్కాలిక “చీశీ స్టాక్ ” బోర్డులు కనిపించడం, తప్పు వదంతుల వల్ల ప్రజలు అధికంగా ఇంధనం కొనుగోలు చేయడం వల్లనే కొరత జరుగుతుందన్నారు. భయం వల్ల ప్రజలు ఒక్కసారిగా ఎక్కువ ఇంధనం కొనుగోలు చేయడం వల్ల సాధారణం కంటే 2.5 -- 3 రెట్లు విక్రయాలు పెరిగాయన్నారు. పెట్రోల్ లేదా డీజిల్ ను డబ్బాలు / క్యాన్లలో నిల్వ చేయడం పెసో నిబంధనలకు విరుద్ధమని తెలిపారు.ఇది అగ్ని ప్రమాదాలకు దారి తీయవచ్చునని అన్నారు.్నఅక్రమ నిల్వ, బ్లాక్ మార్కెట్ జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.్నఓఎంసీ ల అడ్వాన్స్ - పేమెంట్ మార్పుల వల్ల స్థానిక డీలర్లకు తాత్కాలిక సమస్యలు మాత్రమే ఏర్పడ్డాయని,సరఫరాలో లోపం లేదని తెలిపారు. ప్రజలు భయాందోళనలతో ఇంధనాన్ని కొనుగోలు చేయవద్దని తెలిపారు.తమకు అవసరమైనంత మాత్రమే కొనుగోలు చేయలన్నారు. ప్రభుత్వ అధికారిక ప్రకటనలను మాత్రమే నమ్మలన్నారు.సోషల్ మీడియాలో తప్పుడు వార్తలను నమ్మవద్దని,ఇతరులకు పంపకండని అదానపు కలెక్టర్ వెంకారెడ్డి తెలిపారు.



## రహదారి భద్రతే లక్ష్యం:అరైవ్ అలైవ్'పై ఎస్సై శ్రీధర్ దిశానిర్దేశం

రామకృష్ణాపూర్, మార్చి 26 (క్రైమ్ మిర్రర్) : రహదారి భద్రతపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు చేపట్టిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా గురువారం రామకృష్ణాపూర్‌లోని సింగరేణి ఏరియా ఆసుపత్రిలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ఎస్సై శ్రీధర్ హాస్పిటల్ సిబ్బందికి వాహన నిబంధనలపై కీలక సూచనలు చేశారు.ప్రతి వాహనదారుడు రహదారి నిబంధనలు కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీటు బెల్ట్ ధరించాలన్నారు. వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలను ఎప్పుడూ వెంట ఉంచుకోవాలని సూచించారు.చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. ప్రయాణికుల ప్రాణాలను కాపాడటమే ప్రతి ఒక్కరి ప్రథమ కర్తవ్యమని పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది అనుసరించాల్సిన జాగ్రత్తలపై వివరించారు.ఈ కార్యక్రమంలో సింగరేణి ఏరియా ఆసుపత్రి ఇన్‌చార్జ్ మధు కుమార్, హెడ్ కానిస్టేబుల్ సంఘ సత్తయ్య, కానిస్టేబుల్ సతీష్, హోమ్ గార్డ్ సమ్మయ్య,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## శుభకార్యానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలం చౌదర్పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దువాసి యాదగిరి కుమార్తె ఎంగేజ్మెంట్ కార్యక్రమం బుధవారం జరిగింది కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ హాజరయ్యారు. తువాసి యాదగిరి కుమారుడు రాఘవేందర్ తో పాటు వెంకటయ్య, రాందాసు, దువాసి జగన్, అంజయ్య, రాంచంద్రయ్య, నర్సింహ,కొండల్,జంగిలి, తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

**వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు తప్పక పాటించాలి**

**పాలకీడులో అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం**

**ఇతర వాహనాలు ఓవర్ టేక్ చేసేటప్పుడు జాగ్రతగా ఉండాలి**

**పాలకీడు మండల ఎస్ఐ కోటేష్**

**క్రైమ్ మిర్రర్ , పాలకీడు :** రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు తప్పక పాటించాలని మండల ఎస్ఐ కోటేష్ అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం పాలకవీడు మండల కేంద్రంలో ఆటో స్టాండ్ వద్ద అరైవ్ ఆలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించి ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి డ్రైవర్లకు వివరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కోటేశ్ మాట్లాడుతూ రోడ్డు ప్రయాణ సమయంలో ప్రజలు ముందస్తు జాగ్రత్తలు పాటించడం ద్వారానే ప్రమాదాలు నివారించవచ్చునని తెలిపారు. రోడ్డుపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ బాధ్యతగా నడుచుకోవాలని రోడ్డు నియమ నిబంధనలను పాటించాలని కోరారు. ఇతర వాహనాలను ఓవర్ టేక్ చేసేటప్పుడు జాగ్రత్తగా వెళ్ళాలనీ, అతి వేగంగా వాహనాలు నడపవద్దు అని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



## పన్నుల వసూళ్లలో 100 శాతం లక్ష్యం సాధించాలి



**అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య**

**రామకృష్ణాపూర్ మార్చి 26 (క్రైమ్ మిర్రర్):** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో పన్నుల వసూళ్లను శాతం 100కు చేర్చాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అధికారులకు సూచించారు. గురువారం క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయాన్ని సందర్శించిన ఆయన, కమిషనర్ మారుతీ ప్రసాద్‌తో కలిసి పన్నుల వసూళ్ల రికార్డులను సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీల అభివృద్ధికి పన్నుల వసూళ్లు కీలకమని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న బకాయిలను త్వరితగతిన వసూలు చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసేలా అధికారులు కట్టుదిట్టంగా వ్యవహరించాలని ఆదేశించారు.కార్యాలయానికి వచ్చిన ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్న ఆయన, దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో నిర్లక్ష్యం ఉండకూడదని, ప్రతి ఫిర్యాదును ప్రాధాన్యంగా తీసుకోవాలని అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికను పకడ్బందీగా అమలు చేయాలని, మున్సిపల్ పరిధిలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వేసవి నేపథ్యంలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్ల పథకంలో గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయ నిధిని ఉపయోగించుకోవాలి

**కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి**



**కుత్బుల్లాపూర్, జనవరి 26 (క్రైమ్ మిర్రర్):** అర్హులైన ప్రతి ఒక్కరు ముఖ్యమంత్రి సహాయనిధి పథకాన్ని ఉపయోగించుకోవాలని కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి అన్నారు. గురువారం బాచుపల్లి కార్యాలయంలో అర్హులైన దూలపల్లి కి చెందిన మేఘన కు 30 వేల రూపాయలు, జీడిమెట్ల కు చెందిన రాములు కు 60 వేల రూపాయలు, కుత్బుల్లాపూర్ కు చెందిన సావిత్రికి 41 వేల రూపాయలు, బహదూర్ పల్లి కి చెందిన సతీష్ కు 55వేల రూపాయలు, దూలపల్లి కి చెందిన రాజకుమార్ కు 17 వేల 500 రూపాయల చెక్కులను హనుమంత రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితులు గత కొన్ని రోజులుగా ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్నారని తన దృష్టికి రావడంతో వెంటనే స్పందించి మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. సీఎం సహాయనిధి పేద ప్రజల పాలిట వరంగా మారింది అన్నారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారుల కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సర్ పై బిఎల్ఓ లకు శిక్షణ

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని బూత్ లెవల్ ఆఫీసర్లు కు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు . కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ దయాకర్ సర్ ప్రక్రియ, ఓటరు జాబితా సవరణ విధానం, ఇంటింటి సర్వే నిర్వహణ, కొత్త ఓటర్ల నమోదు, మరణించిన,మారిన ఓటర్ల వివరాల తొలగింపు వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. క్షేత్ర స్థాయిలో ఎదురయ్యే సమస్యలు,వాటి పరిష్కార మార్గాలు, ఫారమ్‌ల సరైన వినియోగం నివేదికలు సమర్పించే విధానం గురించి వివరించారు. అనంతరం తహసీల్దార్ శ్రీనివాసరావు మాట్లాడుతూ బీఎల్‌ఓలు తమ బాధ్యతలను సమర్థంగా నిర్వహించాలని, ప్రతి అర్హత కలిగిన పౌరుడు ఓటరు జాబితాలో చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే సర్వే సమయంలో ఖచ్చితత్వం పాటించాలని, ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని బిఎల్‌ఓలు, సూపర్వైసర్ లు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ లో విద్యుత్ కార్మికుల నిరసన



**చౌటుప్పల్,మార్చి 26,క్రైమ్ మిర్రర్ :** తెలంగాణ విద్యుత్ ఆర్టిసన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు చౌటుప్పల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం చౌటుప్పల్ డివిజన్ కార్యాలయం ఎదురుగా కార్మికుల డిమాండ్లను పరిష్కారించాలనీ విద్యుత్ కార్మికులైన ఆర్టిషన్స్, సొసైటీ,బిల్ కలెక్టర్స్, ఎస్ పి ఎం లు ధర్నాలో పాల్గొని తమ నిరసన వ్యక్తం చేశారు . విద్యుత్ కార్మికులు చేపట్టిన నిరసన కార్యక్రమానికి 1104 యూనియన్ షకీల్, చౌటుప్పల్ డివిజన్ ప్రెసిడెంట్ వంగూరి వెంకన్న, యాదాద్రి భువనగిరి బీసీ సంఘం జిల్లా సెక్రటరీ జిల్లా పల్లి వెంకటేశ్వర్లు లు తమ సంపూర్ణ మద్దతు తెలియజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ డివిజన్ చైర్మన్ విజయ్, కన్వీనర్ ఈ పవన్ కుమార్, విద్యుత్ కార్మికులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం.. ఆచూకీ కోసం పోలీసుల ఆరా



**బాలానగర్, మార్చి 26 (క్రైమ్ మిర్రర్) :** బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నర్సాపూర్ చౌరస్తా వద్ద గురువారం ఒక అజ్ఞాత వ్యక్తి మృతదేహం లభ్యమైంది. మస్జీద్ రోడ్డు డివైడర్ సమీపంలో శవం పడి ఉందన్న సమాచారంతో బాలానగర్ సీఐ నర్సింహా రాజు సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పరిశీలించిన పోలీసులు, మృతుడి వయస్సు 45-50 ఏళ్ల మధ్య ఉంటుందని, అతను తెలుపు రంగు బనియన్ ధరించి ఉన్నాడని వెల్లడించారు. పంచనామా అనంతరం మృతదేహాన్ని గాంధీ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, మృతుడిని గుర్తించిన వారు వెంటనే 8712663209 లేదా 87126 63200 నెంబర్లను సంప్రదించాలని సీఐ నర్సింహా రాజు కోరారు.

# శ్రీ సీతారాముల కళ్యాణం చూతము రారండి

## శ్రీ సీతా రామచంద్ర స్వామి దేవాలయంలో ధ్వజారోహణం

## శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి



చౌటుప్పల్, మార్చి 26, క్రైమ్ మిర్రర్ : శ్రీ సీతారాముల కల్యాణ ఉత్సవం సందర్భంగా గురువారం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవాచనం, కలశస్థాపన అంకురార్పణ, ధ్వజారోహణ కార్యక్రమంను దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో వేద పండితులు కత్తి సుధాకర్ శర్మ,పెద్ది కిషోర్ శర్మ లచే వేదమంత్రోచ్ఛారణలతో పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి మాట్లాడుతూ.. నేడు శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగే శ్రీ సీతారాముల కళ్యాణాన్ని వీక్షించడానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ సీతారామచంద్ర స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు. కల్యాణోత్సవం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి సంధ్య దంపతులు, పురపాలక వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, ధర్మకర్తలు కామిశెట్టి చంద్రశేఖర్ శ్రీదేవి దంపతులు, గుర్రం వెంకటేశం, వర్గాల వెన్నెల రవి గౌడ్ దంపతులు, తూర్పాటి నరసింహ, 19 వ వార్డు కౌన్సిలర్ పిల్లల మరి మధుసూదన్ అనిత దంపతులు, బొంగు జంగయ్య గౌడ్,16వ వార్డ్ కౌన్సిలర్ బత్తుల జయమ్మ దాసు గౌడ్, సుర్వి నర్సింహా గౌడ్, చిక్క నరసింహ, మాజీ ఎంపీపీ ముత్యాల భూపాల్ రెడ్డి, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి,బత్తులశ్రీశైలం గౌడ్, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్, కాసుల వెంకటేష్ గౌడ్, కంచరకుంట్ల వెంకటరెడ్డి, గుజ్జుల సురేందర్ రెడ్డి,బోడిగే బాలకృష్ణ గౌడ్ ,బొబ్బిళ్ళ శ్రీరాములు,ఉడుగు మల్లేష్ గౌడ్, డాకోజి లక్ష్మీనారాయణ, గుజ్జుల రవీందర్ రెడ్డి, భువనగిరి శ్రీనివాస్, వరగంటి బోవయ్య గౌడ్, పెద్ద గోని రమేష్ గౌడ్ చైనా బజార్, దీప రాజు, ఉడుగు రమేష్ గౌడ్, చందగల నాగరాజు గౌడ్, పెద్దగోని రమేష్ గౌడ్, పస్తంగంగరాములు,చింతల రవీందర్ రెడ్డి, చింతల రాజు రెడ్డి, బొడ్డు రాజేందర్ రెడ్డి,సంగమేశ్వర , వనం ధనుంజయ,మనుకుంట్లజంగయ్య గౌడ్, పాశం ఆంజనేయులు బొబ్బిళ్ళ కాళేశ్వర్ బొబ్బిళ్ళ శ్రీనివాస్, నల్ల పర్వతాలు యాదవ్, మహిళా భక్తులు కొసనం అనురాధ రాజపేట శ్రీలత , అనూష, మామిడి వెంకటమ్మ, దాడి పద్మ, మల్లీశ్వరి, భక్తులు పాల్గొన్నారు.

# డ్రైవింగ్ వృత్తిలో కంటి చూపు కీలకం : వైరా ఏసీపీ సారంగపాణి



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** డ్రైవింగ్ వృత్తిలో కంటి చూపు చాలా కీలకమైనదని, కంటి చూపు బాగుంటేనే వాహనాన్ని సమర్థవంతంగా నడపగలుగుతారని వైరా ఏసీపీ సారంగపాణి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా కొనసాగుతున్న అరైవ్ అలైవ్ మూడోవ విడత అవగాహన కార్యక్రమంలో భాగంగా.. వైరా ఏసీపీ పర్యవేక్షణలో తల్లాడ హైవే లో వెళ్తున్న భారీ వాహనాల డ్రైవర్లకు రహదారి భద్రతపై అవగాహన కల్పించడంతో పాటు ఎల్ వి ప్రసాద్ ఐ హాస్పిటల్ సహకారంతో తల్లాడ పోలీస్ స్టేషన్లో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో, లారీ, ట్రాక్టర్, కారు డ్రైవర్లకు రోడ్డు భద్రతలో పాటించాల్సిన నియమాలపై సమగ్రంగా వివరించారు. ఈ శిబిరం ద్వారా 110 మందికి పైగా డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు ఇచ్చారు. వయస్సు పెరిగే కొద్ది కంటి చూపు మందగించడం సహజమని, క్రమం తప్పకుండా కంటి వైద్య పరీక్షలు నిర్వహించుకుని తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కంటి చూపు స్పష్టంగా ఉంటే ట్రాఫిక్ సిగ్నల్స్, రహదారి సూచనలు సరిగ్గా గుర్తించి సురక్షితంగా వాహనాలు నడపగలరని తెలిపారు. చాలా మంది డ్రైవర్లు కంటి చూపును అశ్రద్ధ చేస్తున్నారనే ఉద్దేశంతో కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.కార్యక్రమంలో వైరా ఇన్స్పెక్టర్ వెంకటప్రసాద్, ఎస్సై వెంకటకృష్ణ లు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల చట్ట భద్రత కమిటీ ఏర్పాటు చేయాలి

**ఈ నెల 29 న వరంగల్ మహా దీక్షను విజయవంతం చేయండి**

**తెలంగాణ ఉద్యమ కారుల ఆకాంక్షల వేదిక కన్వీనర్ బట్టు రాజేందర్ నాయక్**



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కోసం ప్రభుత్వం చట్ట భద్రత కమిటీ ని ఏర్పాటు చేయాలని ఈ నెల 29 న వరంగల్ లో నిర్వహించే మహా దీక్షను విజయవంతం చేయాలని ఆ సంఘం ఖమ్మం జిల్లా కన్వీనర్ రాజేందర్ నాయక్ విజ్ఞప్తి చేశారు. ముదిగొండ మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ ల్లో భాగంగా హామీ ఇచ్చిన విషయం లో మూడు అడుగులు ముందుకు ముప్పై అడుగుల వెనక్కి అన్నట్టు ప్రభుత్వం తీరు ఉందని ఉద్యమకారుల చట్ట భద్రత కమిటీని ఏర్పాటు చేయడంలో తాత్సరం వహిస్తున్న రేవంత్ సర్కార్ ను నిరసిస్తూ ఈ నెల 29 న మహా దీక్షను అన్ని జిల్లాల ఉద్యమ కారులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కమిటి మెంబర్లు గా సురేపల్లి సీతారాములు కొండలరావు జిల్లా కో కన్వీనర్ గా పరికపల్లి యల్లయ్య గౌడ్ ముదిగొండ మండల కన్వీనర్ గా పసుపులేటి విజయ్ సారధి మండల కో కన్వీనర్లు గా పగడాల శ్రీను నారపని వెంకట్ మండల కమిటీ సభ్యులు గా లంజపల్లి బాబు లను ఎన్నుకున్నారు.

# అంగడి (సంత)బహిరంగ వేలం


గ్రామ పంచాయతీ కార్యాలయము, ఆత్మకూర్ (ఎం)
డిపాజిట్ సంత రహదారి : రూ॥లు 50000-00 (పశువులు, గొర్రెలు, మేకలు)
తై బజార్ : రూ॥లు 15000-00
సంత వేలము తేది. 28-3-2026 శనివారం

డిపాజిట్ తేది : 28.03.2026 శనివారం మధ్యాహ్నం 12:30 గం.ల లోపు

వేలం తేది : తేది 28.03.2026. శనివారం మధ్యాహ్నం తరువాత

డిపాజిట్ డబ్బులు:పశువులు మేకలు గొర్రెలు సంతకు 50,000 డిపాజిట్

షాప్లు / తై బజార్ 15,000 డిపాజిట్

వేదిక:ఆత్మకూరు(ఎం)గ్రామ పంచాయతీ కార్యాలయం

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం మార్చి 26:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహించే అంగడి(సంత)2026 - 2027 సంవత్సరానికిగాను బహిరంగ వేలం పాటకు దరఖాస్తులను ఆహ్వానిస్తుంది. అందుకు గాను ఆసక్తి ఉన్నవారు బహిరంగ వేలం తేది: 28/03/2026 శనివారం రోజున మధ్యాహ్నం 12:30 గం.ల వరకు పశువుల సంతకు 50,000 రూ.లు మరియు తై బజారు (దుఖానాలు)కు15,000 రూ.లు నగదు డిపాజిట్ చెల్లించి తమ పేర్లను గ్రామ పంచాయతీ కార్యాలయంలో నమోదు చేసుకోగలరనీ,నిబంధనలు వర్తిస్తాయి అని ఈ వేలంపాటలో మండల పరిసర ప్రాంతాల ప్రజలు,వ్యాపారస్తులు పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం కావటానికి కృషిచేయాలని గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.



## ఘనంగా దుర్యోధన బాబు జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురేందర్ రెడ్డి**

**కూకట్ పల్లి, మార్చి 26 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్ పరిధిలో గల రామకృష్ణ నగర్ లో దుర్యోధన బాబు జన్మదిన సందర్భంగా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని బాబుతో కేకు కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పురేందర్ రెడ్డి మాట్లాడుతూ బాబు సుమారు ఐదు సంవత్సరాల నుంచి కాలనీలో ఒక కార్మికుడిగా పని చేస్తూ అందరితో కలిసి మెలిసి ఎంతో సరదాగా ఉండే ఒక కార్మికుడు అయినటువంటి బాబు జన్మదిన జరుపుకోవడం ఎంతో సంతోషంగా సరదాగా ఉందని ఆయన అన్నారు. బాబు నిండు నూరేళ్లు జన్మదిన వేడుకలు జరుపుకోవాలని బాబుకు అష్ట ఐశ్వర్యాలు ఆరోగ్యంతో ఎల్లప్పుడూ ఉండాలని ఆ భగవంతుని కోరుచున్నాను. ఈ కార్యక్రమంలో జి ప్రసాద్, ఎస్ శ్రీధర్, సి కె రెడ్డి, సాయి, నాగేశ్వరరావు, తాండవ కృష్ణ, కృష్ణవేణి తదితరులు పాల్గొని దుర్యోధన బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత: ఉప కమీషనర్ చాముండేశ్వరి



**కూకట్ పల్లి, మార్చి 26 (క్రైమ్ మిర్రర్) :** పరిసిరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆల్విన్ కాలనీ సర్కిల్ ఉప కమిషనర్ చాముండేశ్వరి తెలిపారు. సర్కిల్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ డివిజన్ పాపిరెడ్డి నగర్ లో బస్తి అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి తో కలిసి పర్యటించిన చాముండేశ్వరి నిత్యం ఇంట్లో పేరుకుపోతున్న చెత్తను, చెత్త తరలించే కార్మికుల రిక్షాల్లో మాత్రమే వేయాలని సూచించారు. రోడ్లపై, బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేస్తూ పారిశుధ్య సమస్యకు కరణమవుతున్న వారిని గుర్తించి వారిపట్ల చర్యలు, అదే విధంగా భారీ జరిమానా విధిస్తామని ఉప కమిషనర్ హెచ్చరించారు. కార్యక్రమంలో నేతలు హన్మంత్ రావు, ఎస్ఆర్పి చైతన్య, రాములు, పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లిటిల్ విల్లే ప్రీ స్కూల్‌లో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

**సీతారాముల వేషధారణలో అలరించిన చిన్నారులు**

**కూకట్ పల్లి, మార్చి 26 (క్రైమ్ మిర్రర్) :** కూకట్‌పల్లి ఈనాడు కాలనీలోని లిటిల్ విల్లే ప్రీ స్కూల్ లో శ్రీరామనవమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. భారతీయ సంస్కృతి, సాంప్రదాయాల పట్ల చిన్నారులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో పాఠశాల యాజమాన్యం ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. పాఠశాల విద్యార్థులు శ్రీరాముడు, సీతాదేవి, లక్ష్మణుడు, హనుమంతుని వేషధారణలో వచ్చి అందరినీ ముగ్ధులను చేశారు. చిన్నారుల వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు రామాయణంలోని ఘట్టాలను ప్రదర్శించడంతో పాటు, భక్తి గీతాలకు అనుగుణంగా నృత్యాలు చేసి సందడి చేశారు. వేడుకల అనంతరం పాఠశాల సిబ్బంది విద్యార్థులకు, తల్లిదండ్రులకు శ్రీరామనవమి ప్రత్యేక పానకం, వడపప్పు ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు మాట్లాడుతూ పండుగలు మన జీవనశైలిలో భాగమని, చిన్నతనం నుంచే పిల్లలకు మన పురాణాల గురించి, రాముని ఆదర్శాల గురించి తెలియజేయడమే ఈ వేడుక ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# సఖి సెంటర్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్





**మహిళా సమస్యలను పరిష్కరించేందుకు సఖి సెంటర్ కీలకపాత్ర పోషించాలి...**

**బాల సధనం పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలి...**

**యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**యాదాద్రి జిల్లా' మార్చి 26' క్రైమ్ మిర్రర్ :** జిల్లాలో మహిళల భద్రత, సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన సఖి సెంటర్‌ను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి గురువారం హౌసింగ్ బోర్డ్ లో గల సఖీ సెంటర్ ను సందర్శించారు.సఖీ సెంటర్ లో ఎంత మంది సిబ్బంది పని చేస్తున్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. సెంటర్‌లో అందిస్తున్న సేవలను పరిశీలించి, బాధిత మహిళలకు అందుతున్న సహాయంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సఖీ సెంటర్ కి ఎలాంటి కేసులువస్తున్నాయని, వచ్చిన కేసులకు ఎలా కౌన్సిలింగ్ ఇస్తున్నారని అడిగి తెలుసుకున్నారు.మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు సఖి సెంటర్ కీలక పాత్ర పోషించాలన్నారు.సఖి సెంటర్‌లో మహిళలకు అందిస్తున్న కౌన్సెలింగ్, అత్యవసర పరిస్థితుల్లో ఉన్న మహిళలకు తక్షణ సహాయం అందించే విధంగా సిబ్బంది పనిచేయాలని అన్నారు . అనంతరం మాస్కుంట నిర్మాణం లో ఉన్న సఖి భవనాన్ని కలెక్టర్ సందర్శించి పెండింగ్ లో ఉన్న పనులను పూర్తి చేయాలని పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. తర్వాత సింగన్న గూడెంలో నిర్మాణంలో ఉన్న బాల సదనం భవనాన్ని సందర్శించి పెండింగ్ పనుల అతి త్వరగా పూర్తిచేయించాలని సంబంధిత డీఈని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, పంచాయతీరాజ్ ఇంజనీర్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



**నాలుగు జిల్లాల కబడ్డీ పోటీలను సందర్శించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ,డిసిసి మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్..**



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి పట్టణంలో శ్రీ రామ నవమి సందర్భంగా జరుగుతున్న నాలుగు జిల్లాల కబడ్డీ పోటీలను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డీసీసీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్,మాజీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ సందర్శించారు.ఈసందర్భంగా కబడ్డీ పోటీల నిర్వాహకులు వారిని శాలువతో ఘనంగా సన్మానించారు..అనంతరం రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ యువతను క్రీడల వైపు ఆకర్షించడం,ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం, సంప్రదాయ క్రీడలైన కబడ్డీని భవిష్యత్ తరాలకు అందించడం అనేది చాలా ముఖ్యమని అన్నారు.ఇలాంటి కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో ఉత్సాహాన్ని మానసిక పునరుత్తేజాన్నీ నింపుతాయని,యువతలో ఏకత్వ భావనను పెంచుతాయని ఆయన పేర్కొన్నారు.ఈ పోటీల ద్వారా క్రీడల్లో రాణించే యువత టాలెంట్‌ను గుర్తించవచ్చని ఆయన పేర్కొన్నారు.

## బ్లూ బ్లాక్ గ్రీన్ షర్ట్స్ కవాతు - సభ పోస్టర్లను ఆవిష్కరించిన పిడమర్తి రవి



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** ఖమ్మం జెడ్పి సెంటర్ లో డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద బ్లూ "బ్లాక్ గ్రీన్ షర్ట్" ఆధ్వర్యంలో నిర్వహించే కవాతు -- సభకు సంబంధించిన పోస్టర్లను మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి ఆవిష్కరించి మాట్లాడారు . ఏప్రిల్14న సాయంత్రం 4 గంటలకు బషీర్ బాగ్ బాబు జగ్జీవన్రామ్ విగ్రహం వద్ద ప్రారంభమై అంబేద్కర్ విగ్రహం వరకు భారీ కవాతు - సభను నిర్వహించనున్నట్లు తెలిపారు . ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు . ప్రతి ఉద్యమకారునికి 250 చదరపు గజాల స్థలం ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు మరియు 25 వేల రూపాయలను మరియు పెన్షన్స్ సౌకర్యం కనిపించాలని అలాగే ఎస్సీలకు 20% బీసీలకు 42% మరియు ముస్లింలకు 12% రిజర్వేషన్లు కల్పించాలని మానవహక్కుల వ్యతిరేక చర్యలను నియంత్రించాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో టీఎస్ ఎమ్మార్పీఎస్ జేఏసీ జిల్లా అధ్యక్షులు జిల్లా విజయకుమార్ , గౌర అధ్యక్షులు నక్క మహేష్ , సీనియర్ నాయకులు మట్టే గురుమూర్తి , వినాయకరావు , వేల్పుల మురళి , రాజేష్ , బొబ్బిలి భరత్ చంద్ర , నరేష్ , రాంబాయి అమ్మ , రాజేష్ , సునీత తదితరులు పాల్గొన్నారు .

## క్రెడిట్ కార్డు రెన్యూవల్ పేరుతో సైబర్ మోసం

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 26:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన దేవరాజు నర్సింహకు క్రెడిట్ కార్డ్ రెన్యువల్ పేరుతో 8388892359,నుండి కాల్ చేసిన వ్యక్తి మాటల్లో పెట్టి నాలుగు అంకెల నంబర్ వచ్చింది చెప్పామనగా చెప్పిన నరసింహ రూ22,725/- డ్రా చేసినట్టు చూపడంతో మోసపోయానని గ్రహించి పోలీసులను ఆశ్రయించిన బాధితుడు.

# 29న ప్రజానాట్యమండలి 12వ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి..

**ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నామ లక్ష్మీనారాయణ**



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** ఈనెల 29న తెలంగాణ ప్రజానాట్యమండలి 12వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నామ లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. మహాసభలు జయప్రదం కోరుతూ గురువారం నేలకొండపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహించారు. అనంతరం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను నిత్యం చైతన్యవంతం చేయడంలో ప్రజానాట్యమండలి అగ్ర భాగాన నిలిచిందన్నారు. ప్రజలను సామాజికంగా, రాజకీయంగా చైతన్యవంతం చేయడం ప్రజా ఉద్యమాలను నిర్మించడంలో ప్రజానాట్యమండలి కీలక భూమిక పోషిస్తుందన్నారు. మహాసభలను ఖమ్మం నగరంలోని మంచి కంటి ఫంక్షన్ హాల్ లో వేలాదిమంది కళా ప్రదర్శనలతో అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను చేస్తున్నట్లు తెలిపారు. మహాసభల సందర్భంగా నగరంలో భారీ ర్యాలీ, కళా ప్రదర్శనలు ఉంటాయన్నారు. ఈ మహాసభలకు ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రముఖ కవి కాకం అంజన్న, మాజీ రాష్ట్ర కార్యదర్శి ప్రస్తుత నవతెలంగాణ దినపత్రిక ఎడిటర్ ఆర్ రమేష్ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారన్నారు. ఈ మహాసభలో గత మూడేళ్లుగా ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో నిర్వహించిన అనేక ప్రజా పోరాటాల కళా ప్రదర్శనల నివేదిక చదివి వినిపించడంతోపాటు భవిష్యత్తు ఉద్యమ కార్యచరణపై చర్చించడం, నూతన కమిటీ ఎన్నిక జరుగుతుందన్నారు. ఈ మహాసభలకు కళాకారులు, కళాభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి పాలేరు డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు మారుతి కొండలరావు, నందిగామ కృష్ణ, ఉపాధ్యక్షుడు దేగల వెంకటేశ్వరరావు, మండల అధ్యక్ష కార్యదర్శులు గాదె వెంకటేశ్వరరావు, కాల్వ కోటేశ్వరరావు, ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు శానం వీరబాబు, కె.వి రామిరెడ్డి, రచ్చ నరసింహారావు, భూక్య కృష్ణ, కట్టెకోల వెంకటేశ్వర్లు, దండా సూర్యనారాయణ, దుగ్గి వెంకటేశ్వర్లు, మంకెనపల్లి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ సీతారామ దివ్య చరితం – మంజుల పత్తిపాటి



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 26:**
జనకాత్మజా జానకీ జగదంబ రూపిణి
జ్యోతిర్మయి,శుభలక్షణ శోభితాంగి
శశిముఖి శాంతస్వరూపిణి;రఘువంశ
తిలకుడైన రాముని
హృదయరత్నమై,భువనమంత
వెలుగొందె భక్తజన పావన
సౌభాగ్యము!మృదుమందహాస విహారిణి
మానస సరస్సు కమలమై,మంగళ
గుణగణ గర్భిణి మాతృస్వరూపిణి
మాధుర్యమై;అరణ్యాంతర
గాఢవిపినమున అనుబంధమై
నిలిచినది,అనురాగ దీప్తి సాక్షిగా
అచంచల సత్యసంకల్పమై! రామో
విగ్రహవాన్ ధర్మో రమణీయ
గుణసాగరో,సీతా సహచర్యమున్ సదా
సౌమ్యమూర్తి సుపావనుడు;సముద్రం
సైతం సంభ్రమించు శౌర్య గంభీర
వైభవం,సేతుబంధ కీర్తి సాక్షిగా సాగరమే
స్తుతించెను!విరహాగ్ని వేడిలోనూ విశ్వాస
దీప్తి మాయంకాక,సీతా హృదయం
సత్యసింధు స్ఫటికమై నిలిచెను;రాముని
నామస్మరణే రక్షణమై మార్గదర్శిగా,ధర్మదీపికగా
దివ్యదాంపత్య గాథను నిలిపెను!అశోక వాటికలో
ఆర్తిగా నిలిచిన ఆ మంగళ రూపం,
అమృతధారల కన్నీరై ఆకాశమున్ పలికె గాథ;ఆ
దుఃఖ గాఢతను చీల్చి ఆంజనేయుని
దర్శనముతో,ఆశల చిగురులు విరిసె ఆత్మవిశ్వాస
సాక్షిగా! లంకాపురి లయగర్జనలో రామబాణ
జ్వాలలతో,దశముఖ దర్ప దహనమై ధర్మజయం
ఘోషించగా;సీతా రాముల కలయికలో సర్వలోక
మంగళ గానం,సత్యసంధాన సౌభాగ్యమై
సకలజన హృదయముల నిండె!శ్రీరామ సీతల
నామమిదే శాశ్వత మంత్రస్వరూపము,చిత్తశుద్ధి
చెలిమెలై చిగురించే చైతన్య దీపము;భక్తి పరవశ
తరంగిణిలో భవసాగరము దాటించు, పరబ్రహ్మ
సాక్షాత్కార పథమిదే పావన సత్యము చైత్రమాస
శుక్లపక్ష నవమి పుణ్యకళ్యాణ
పర్వదినంబున,సేవాసౌభాగ్య సుధాసింధువై నా
చిత్తమున్ పరిపూర్ణమై;మంజుల పత్తిపాటి
మృదులకరాంబుజములందు శ్రీ సీతారామ
కల్యాణ కృత్యము సుగంభీరమై
సాగుచుండగా,కరుణామయ! కటాక్ష
కృపాప్రవాహమే కలిగించితివి ఈ
మహాభాగ్యమున్ రామయ్య!భక్తి పరవశ
హృదయంతో శరణాగతి సమర్పించగా,జన్మార్థక
పరమసాఫల్యమై జయనినాదములై విరిసె! శ్రీ
సీతారామ చరణారవింద సేవాసుధా
ప్రసాదమున్ స్ఫూర్తి సింధువై,మంజుల కలమున్
కళామాత కృపతో పద్యరత్నాల వికాసమై;
భక్తహృదయ భావసుమాల వాక్సుధా
ప్రవాహమున్ వెలిగించగా,సీతారామ కటాక్షమే
ధన్యజీవిత సత్యమై నిలిచె!శ్రీ సీతారాముల
కళ్యాణ మహోత్సవ శుభాకాంక్షలు! తెలిపిన
కవయిత్రి ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్
పత్తిపాటి మంజుల, చరవాణి: 9347042218.



## సర్పంచుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలి సర్పంచ్ల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు సౌధాని భూమన్న యాదవ్

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 26:** తెలంగాణ రాష్ట్రంలోని సర్పంచ్ల సంక్షేమానికి ప్రభుత్వం తగిన విధంగా కృషి చేయాలిని రాష్ట్ర సర్పంచుల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు సౌధాని భూమన్న యాదవ్ అన్నారు.గురువారం రోజు ఆయన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షులు కొప్పుల వెంకటరెడ్డి జిల్లా సర్పంచుల ఫోరం నేతలతో కలిసి విలేకరులతో మాట్లాడారు. సర్పంచ్లకు తగిన విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు సరిపోను కేటాయించాలని కోరారు. గతంలో పెండింగ్లో ఉన్న బిల్లులను కూడా చెల్లించాలని కోరారు.సర్పంచ్లకు ఎక్కడ ఏ ఇబ్బంది వచ్చినా తాము అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు.సర్పంచ్లు అంతా గ్రామాల అభివృద్ధి కోసం కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు.పార్టీలకతీతంగా సర్పంచులు అంత రాష్ట్ర సర్పంచుల ఫోరం ఆధ్వర్యంలో కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన యాదాద్రి భువనగిరి జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కొప్పుల వెంకటరెడ్డి కార్యవర్గాన్ని అభినందించారు.ఈ సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా సర్పంచ్ల ఫోరం నూతన అధ్యక్షుడు కొప్పుల వెంకటరెడ్డి,సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మల్లేష్ గౌడ్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు టేకుల మంజుల, సంఘం రాష్ట్ర సలహాదారులు కే రవీందర్ యాదవ్ ,జిల్లా ఉపాధ్యక్షులు తాండ్ర నారాయణస్వామి ,నాయకులు గంగాపురం మల్లేష్,పచ్చిమట్ల మదర్ గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు.



# ఇసుక బకాసురుల నయా ట్రెండ్... వాగులోనే జల్లించి సరఫరా చేసే నయా దందా...!





క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి26: యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కొరటికల్ గ్రామంలో ఇసుక దందా రోజురోజుకు కొత్త రూపాలు దాల్చుతోంది.తాజాగా వాగులోనే ఇసుకను జల్లించే నయా ట్రెండ్‌తో ఇసుక బకాసురులు రెచ్చిపోతున్నారు.వాగు నుంచే నేరుగా సన్న ఇసుకను జల్లించి ట్రాక్టర్లలో లోడ్ చేస్తూ భారీగా అక్రమ రవాణా సాగిస్తున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి.సన్న ఇసుకకు మార్కెట్‌లో భారీ డిమాండ్ ఉండటంతో ఒక్క ట్రాక్టర్‌కు ?5000 నుంచి ?6000 వరకు వసూలు చేస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వ నియమాలు, అనుమతులు అన్నీ పక్కన పెట్టి వాగుల దగ్గరే ఇసుకను వడకట్టి (జల్లించి) సరఫరా చేస్తుండటం గమనార్హం. స్థానికులు చెబుతున్నదేమిటంటే ఈ దందా అధికారుల కళ్ల ముందే జరుగుతున్నప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వాగుల పర్యావరణానికి ముప్పు, భూగర్భ జలాలపై ప్రభావం వంటి సమస్యలు వచ్చినా పట్టించుకునే వారు లేరని విమర్శిస్తున్నారు. ఇసుక మాఫియా ధైర్యంగా "మమ్మల్ని ఆపేది ఎవరు?"అన్నట్టుగా వ్యవహరిస్తుండగా, బాధ్యత వహించాల్సిన అధికారులు మాత్రం మౌనంగా ఉండటం అనుమానాలకు తావిస్తోంది.

ప్రజల డిమాండ్: వాగుల్లోనే ఇసుక జల్లించే ఈ కొత్త అక్రమ పద్ధతిపై తక్షణమే విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# గౌడ సంఘం ఆధ్వర్యంలో కామ్రేడ్ ధర్మబిక్షం గౌడ్15వ వర్ధంతి

**కామ్రేడ్ ధర్మ బిక్షం గౌడ్ గారి ఆశయాలు సాధనకై కృషి చేస్తాం.. గౌడ సంఘము అధ్యక్షులు పంజాల నర్సయ్య గౌడ్**



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 26:** తెలంగాణ సాయుధ పోరాట యోధుడు నల్లగొండ మాజీ పార్లమెంటు సభ్యులు కల్లుగీత కార్మిక సంఘం ఉద్యమ నిర్మాత తన జీవితాంతం నిత్యం కల్లు గీత కార్మికుల సమస్యల పరిష్కార సాధనకై పోరాడిన గీతా కార్మికుల పోరాట ముద్దు బిడ్డ కామ్రేడ్ బొమ్మగాని ధర్మబిక్షం గౌడ్ 15వ వర్ధంతి సందర్భంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆత్మకూరు(ఎం) మెయిన్ రోడ్డు వద్ద గల ధర్మబిక్షం గౌడ్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం రాష్ట్ర నాయకులు బీసు చందర్ గౌడ్, నాతి రాజు గౌడ్,రంగా సత్యనారాయణ గౌడ్, రంగస్వామి గౌడ్,పొనగాని జాంగిర్ గౌడ్,బొడిగ వెంకన్న గౌడ్,లోడి శ్రీనివాస్ గౌడ్,బూడిద నాగరాజు గౌడ్,పరకాల నరసయ్య గౌడ్,పరకాల శంకరయ్య గౌడ్,ముద్దసాని సిద్దులు గౌడ్,పోతగాని మల్లేశం గౌడ్, రంగ శేఖర్ గౌడ్,లోడి శంకర్ గౌడ్,పరకాల వెంకన్న గౌడ్, పరకాల రాంబాబు గౌడ్,చెరుకు విష్ణు గౌడ్,బబ్బురి శివలింగం గౌడ్, రాగటి మత్యగిరి గౌడ్, మల్లం నవీన్ గౌడ్,పరకాల రమేష్ గౌడ్, దబ్బేటి రాము గౌడ్,లోడి రవి గౌడ్,కోల సోమేశ్ గౌడ్,లోడి మధు గౌడ్,పల్సం శ్రీరాములు గౌడ్, బూడిద శేఖర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## ఖబర్దార్ కాంగ్రెస్ నాయకుల్లారా బహిరంగ చర్చకు సిద్ధమా

### బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 26:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం గురువారం మండల కేంద్రం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ మాట్లాడుతూ ఎంజీఎన్ఆర్ఈజీఎస్ కింద మండల కేంద్రంలో ఉపాధి కూలీలు 3 కోట్ల 33 లక్షల పనిచేశారు.అందులో 40% లేబర్ కాంటినెంట్ కింద 1 కొటి 45 లక్షలు మండలానికి రావడం జరిగింది. కానీ అట్టి నిధులను కాంగ్రెస్ పార్టీ తరుపున గెలిచిన సర్పంచులకు మాత్రమే ఇవ్వడం జరిగిందని అందులో భాగంగా 10 గ్రామాలు టిఆర్ఎస్ బిజెపి గెలిచిన సర్పంచ్లకు మాత్రం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని దానికి వ్యతిరేకంగానే రెండు రోజుల క్రితం ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా చేయడం జరిగింది. కాంగ్రెస్ సర్పంచ్ ఉన్న దగ్గరే ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులు విడుదల చేయడం సిగ్గుచేటని అన్నారు. కాంగ్రెస్ మండల నాయకుల్లారా ఖబర్దార్ రండి బహిరంగ చర్చకు సిద్ధమా అంటూ హెచ్చరించారు.ఎమ్మెల్యే కలెక్టర్ ని అడ్డం పెట్టుకొని మండల కేంద్రంలో నిధులు రానివ్వకుండా బిఆర్ఎస్ సర్పంచ్లు ఉన్న దగ్గర నిధులు ఇవ్వకుండా ఎంతవరకు సమన్యాసం అన్నారు. మండల కేంద్రంలో రోడ్డు ప్రారంభించి సుమారు సంవత్సరం అవుతోంది అయిన పూర్తి చేయలేకపోయారు. ఏందుకు ప్రజలకు తెలిపాలని అన్నారు.

## అంగన్వాడీ టీచర్లు సమాజానికి పునాది వేస్తున్నారు

### ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గురువారం రోజు జరిగిన అసెంబ్లీ సమావేశంలో అంగన్వాడి టీచర్ల సమస్యలపై మాట్లాడారు.అసెంబ్లీలో బీర్ల అయిలయ్య మాట్లాడుతూ అంగన్వాడి విభాగంలో సుమారు 70 వేల మంది టీచర్లు,హెల్పర్లు గత 40-50 సంవత్సరాలుగా నిరంతరం సేవలు అందిస్తున్నారు.గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారుల భవిష్యత్‌ను నిర్మించడంలో అంగన్వాడి అక్కచెల్లెలు కీలక పాత్ర పోషిస్తున్నారు. పోషకాహారం అందించడం, గర్భిణీ స్త్రీలను సంరక్షించడం వంటి బాధ్యతలతో వారు సమాజానికి బలమైన పునాది వేస్తున్నారు.అంగన్వాడి సిబ్బంది 2014 నుండి 2023 వరకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తమ జీవన స్థితి మెరుగవుతుందని, వేతనాలు పెరుగుతాయని ఆశించారు.కానీ వాస్తవానికి పని భారం పెరిగినప్పటికీ, వేతనాల్లో పెరుగుదల కనిపించలేదు. గతంలో అంగన్వాడి సిబ్బంది తమ సమస్యల పరిష్కారం కోసం కొద్దిరోజులు సమ్మె కూడా నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తమ సమస్యలు పరిష్కారమవుతాయని అంగన్వాడి సిబ్బంది ఆశాభావం వ్యక్తం చేశారు.అందువల్ల, అంగన్వాడి సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా అంగన్వాడి సిబ్బందికి నెలకు ?18,000 వేతనం ఇవ్వాలని కోరుతున్నాము.పీఎఫ్ సౌకర్యం కల్పించాలి,ఖాళీగా ఉన్న అంగన్వాడి పోస్టులను భర్తీ చేయాలి, పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలి, రిటైర్మెంట్ అనంతరం పెన్షన్ సదుపాయం కల్పించాలి, అంగన్వాడి అక్కచెల్లెలు చేస్తున్న సేవలను గుర్తించి, వారికి తగిన గౌరవం, భద్రత, సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు.

## మార్చి 30న చలో ఇంద్ర పార్క్ నిరసన దీక్షను జయప్రదం చేయండి



క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 26: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు చేవెళ్ల డిక్లరేషన్లో మాదిగలకు ఇచ్చినటువంటి హామీలను వెంటనే అమలు చేయాలని మార్చి 30న హైదరాబాదులోని ఇంద్ర పార్క్ దగ్గర నిరసన దీక్షను జయప్రదం చేయాలని గురువారం రోజు ఆత్మకూరు(ఎం)మండలంలో వాల్ రైటింగ్ వ్రాయిస్తూ జిల్లా నుండి మాదిగలను అధిక సంఖ్యలో పాల్గొని నిరసన దీక్షను జయప్రదం చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరెల్ల రమేష్ మాదిగ పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం కూడా పదేండ్ల పరిపాలనలో మాదిగలను ముఖ్యమంత్రి చేస్తాను అని ప్రతి మాదిగ కుటుంబానికి మూడు ఎకరాల భూమి ఇస్తానని మాట తప్ప ఇచ్చింది లేదు.మాదిగలను మోసం చేసిందని అలాగే ఈ ప్రభుత్వం కూడా మాట తప్పకుండా మాదిగలను మోసం చేయకుండా చేవెళ్ల డిక్లరేషన్లో దళిత బంధు కాదు అంబేద్కర్ అభయాస్తం పేరుతో 12 లక్షల రూపాయలు ఇస్తానని అలాగే ప్రతి దళిత కుటుంబానికి ఉన్నటువంటి అసైన్మెంట్ భూమిని పక్కా పట్టా భూమిగా మార్చి పట్టా పాస్ బుక్ ఇస్తానని చెప్పారు.అలాగే ఎస్సీ కార్పొరేషన్కు 12 వేల కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసి నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.ఈ డిమాండ్ల సాధనకై నెల 30 తారీఖున ఇందిరా పార్కులో జరుగు నిరసన దీక్షను జయప్రదం చేయాలని జిల్లాలోని మాదిగల అందరూ ఐకమత్యంగా తల్లి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బైరపాక నాగరాజు,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంఘీ స్వామి, వస్తుపుల ఎల్లయ్య,బొట్ల అనిల్, మేడి శీను,పంది రవీందర్,ఉప్పల నరసింహ,కొంగర రామచంద్రయ్య,తదితరులు పాల్గొన్నారు.



## పెద్ది వెంకమ్మ మృతదేహానికి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 26:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కొరటికల్(ఇప్పళ్ళ)గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పెద్ది లక్ష్మయ్య తల్లి పెద్ది వెంకమ్మ స్వర్గస్తులయ్యారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ గ్రామ కాంగ్రెస్ పార్టీ తరపున నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కట్టేకోల సుశీల హనుమంత్ గౌడ్,ఉప సర్పంచ్ మామిడి నర్సిరెడ్డి,తాజా మాజీ ఎంపీపీ తండా మంగమ్మ శ్రీశైలం గౌడ్,కందటి దశరథ రెడ్డి, కందటి అనంతరెడ్డి,బొడిగె వెంకటయ్య,గొడిశాల నారాయణ,కట్టే కోల అబ్బ సాయిలు,కట్టెకోల బిక్షపతి, శ్రీరాముల ఋషి,దేవస్థాన కమిటీ చైర్మన్ మురారిశెట్టి సురేష్ గుప్తా, కట్టెకోల రమేష్ గౌడ్,పెద్దిరెడ్డి రాజేందర్ రెడ్డి,నోముల శ్రీనివాసరెడ్డి,చామకూర నారాయణ,చామకూర ఉపేందర్,ఎర్కల రాములు, దంతూరి దేవయ్య,నరుకుడు పిండెల శ్రీహరి,కట్టెకోల నరసింహ,కట్టేకోల అంజయ్య, బస్మా రాములు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ఫైర్ సేఫ్టీ పైన అవగాహన

### ఫైర్ ఆఫీసర్ అబ్దుల్ హమీద్ ఆధ్వర్యంలో..



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం)మార్చి 26:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99-రోజుల ప్రజాప్రాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం రోజు ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రిలో(సూపరింటెండెంట్ స్వప్న రాథోడ్,డాక్టర్లు,సిబ్బంది మరియు ప్రజలకు)ఫైర్ సేఫ్టీ మీద స్టేషన్ ఫైర్ ఆఫీసర్ అబ్దుల్ హమీద్ అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా అగ్ని ప్రమాదం జరిగినప్పుడు మంటలను ఎలా ఆర్పాలి ప్రమాద స్థలం నుండి ఎలా బయటకు రావాలి ఇతరులను ఎలా కాపాడాలి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అని వివరంగా చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది కె శ్రీనివాస్,వి నరేష్,ఎ మల్లేషం,ఎన్ కర్ణాకర్ పాల్గొనడం జరిగింది.

## కోట యాదమ్మ కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షులు ఎలిమినేటి సందీప్ రెడ్డి



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం)మార్చి 26:** యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి గురువారం రోజు పోచంపల్లి మండలం కనుముకుల గ్రామంలో సీనియర్ నాయకులు కోట మల్లారెడ్డి తల్లి కోట యాదమ్మ భౌతిక కాయానికి నివాళులు అర్పించి,వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేసినారు.వీరివెంటా మాజీ ఎంపీపీ కొమురెల్లి నర్సింహ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ బత్తుల శ్రీశైలం,మహిపాల్ రెడ్డి,రాంరెడ్డి,మాధవ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొనపురి సాంబశివుడి వర్ధంతి



**చౌటుప్పల్, మార్చ్ 26, క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ బస్టాండ్ చౌరస్తాలో యాదవ జేఏసీ వైస్ చైర్మన్, బిసివైపి పార్టీ రాష్ట్ర పిఎసి మెంబర్ చిలుకల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో గురువారం కోనపురి సాంబశివుడి 15వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా చిలుకల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ... సాంబశివుడు సమాజ మార్పు కోసం ప్రజల మధ్యకి వచ్చి, బహుజన హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని గుర్తుచేశారు. పీడిత వర్గాల హక్కుల సాధన కోసం పోరాడటం మనందరి బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో ,అంబార్పేట శ్రీనివాస్ యాదవ్,బెల్లి చంద్రశేఖర్, అచ్చన శ్రీనివాస్ యాదవ్, నారి మల్లేష్ యాదవ్,నెలికంటి రాఘవేంద్ర యాదవ్,గోగు లింగం యాదవ్, నారి మల్లేశం ,అడెపు బిక్షపతి ,దాసరి లవలేష్,సుక్క కృష్ణ పాల్గొన్నారు.



## బునాదిగాని కాలువ ద్వారా నీళ్లు తీసుకొస్తున్నా నీళ్ల ఐలయ్య

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 26:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం గత 15 రోజులుగా బసవ్వాపురం నుండి నీళ్లు వస్తున్నాయి. సుమారు 10 రోజుల క్రితం పులిగిల్ల వద్ద రైతులు కాల్వకు అడ్డుకట్ట వేసి పులిగిల్ల చెరువును నింపారు. మొన్నటి నుండి పులిగిల్ల, ముస్తాలపల్లి మార్గంగా సర్వేపల్లి, తిమ్మాపురం రైతులు నీళ్లు మళ్లించారు.ఇప్పటికే నీళ్లు వస్తున్న నేపథ్యంలో మరో 4-5 రోజుల్లో మన ఆత్మకూరుకు కూడా బునాదిగాని కాలువ నీళ్లు చేరనున్నాయి.ఈ విషయాలు అన్నీ తెలుసుకుని మాట్లాడాలి. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఈ కాలువను పట్టించుకోలేదు.మా కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్న సమయంలో ఎంపీగా ఉన్న రాజగోపాల్ రెడ్డి కాలువ పనులు ప్రారంభించారు.ఇప్పుడు ఐలయ్య నీళ్లు రప్పిస్తున్నారు. పదేళ్ల పాటు మౌనం పాటించిన కొంతమంది బిజెపి నాయకులు ఇప్పుడు నీళ్లు వస్తున్నప్పటికీ అడ్డగోలుగా పత్రిక ప్రకటనలు చేయడం సరైంది కాదు.అభివృద్ధి చేసే వారికి సలహాలు,సూచనలు ఇవ్వండి కానీ హేళన చేయడం తగదు. దీనిని ఖండిస్తున్నామని ఆత్మకూరు(ఎం)గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ మండల సర్పంచ్ల ఫోరం మాజీ చైర్మన్ జన్నాయికోడే నగేష్ అన్నారు.

## భీమారం పోలీస్ స్టేషన్‌లో డీసీపీ తనిఖీ



**చెన్నూర్ మార్చి 26 (క్రైమ్ మిర్రర్):** మంచిర్యాల డీసీపీ భాస్కర్ భీమారం పోలీస్ స్టేషన్‌ను గురువారం సందర్శించి తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్, సీఐ నవీన్ ఆయనతో కలిసి పాల్గొన్నారు.స్టేషన్‌కు చేరుకున్న డీసీపీ పరిసరాలను పరిశీలించి,భౌగోళిక పరిస్థితులు, నమోదవుతున్న కేసుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు.రిసెప్షన్ సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. స్టేషన్ రికార్డులను పరిశీలించి పెండింగ్ కేసులపై ఆరా తీశారు. నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై ఎస్సై రాజేందర్‌ను ప్రశ్నించారు.స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరచూ సందర్శించాలని, మారుమూల ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ ఎజెంకటేశ్వర్, సీఐ నవీన్, ఎస్సై రాజేందర్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## లక్ష్యాలను సాధించేందుకు కష్టపడి చదవాలి

### రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్‌రాథోడ్




**గండిపేట(క్రైం మిర్రర్):** విద్యార్థులు తమ లక్ష్యాలను నిర్దేశించుకోని వాటిని సాధించేందుకు కష్టపడి చదవాలని రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్‌రాథోడ్ సూచించారు. 5వ తరగతిలో ప్రవేశాలకు నిర్వహించిన టీజీ గురుకుల్ సెట్‌లో వాంబేకాలనీలోని ఎంపీపీఎస్ పాఠశాలకు చెందిన 9 మంది విద్యార్థులు సెలెక్టు అయ్యారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులు వర్షిత, మానస, నందన, దీపాక్షి, రోజా, మణికుమారి, లక్ష్మి, మహేశ్వరి, త్రిషలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం గోవర్ధన్, కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీనునాయక్, పాఠశాల చైర్మన్ అండాలు, ఉపాధ్యాయులు సి.శ్రీనివాస్‌రెడ్డి, తిరుపతయ్య, మరుద్వతి, మంజుల, మదార్, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

# రాంజీ గోండు విద్యార్థి నిలయాన్ని సందర్శించిన సింగరేణి అధికారులు





### విద్యార్థులతో ముఖాముఖి.. వసతుల పరిశీలన

### క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి: డీజీఎం అశోక్

**బెల్లంపల్లి, మార్చి 26 (క్రైమ్ మిర్రర్) :** మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ ఆదేశాల మేరకు గురువారం బెల్లంపల్లిలోని రాంజీ గోండు విద్యార్థి నిలయం వనవాసి కళ్యాణ పరిషత్‌ను సింగరేణి ఉన్నతాధికారులు సందర్శించారు. మందమర్రి ఏరియా డీజీఎం (పర్సనల్) సిహెచ్. అశోక్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సత్యనారాయణలు విద్యార్థి నిలయాన్ని సందర్శించి, అక్కడ అందుతున్న విద్యా, వసతి సౌకర్యాలను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులు తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. వారి విద్యాభ్యాసం, భవిష్యత్తు లక్ష్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు చిన్నతనం నుంచే క్రమశిక్షణను అలవర్చుకోవాలని, కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. అనంతరం హాస్టల్‌లోని భోజన సదుపాయాలు, పరిశుభ్రతను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి, వారి సంక్షేమానికి రాంజీ గోండు విద్యార్థి నిలయం చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమని అధికారులు కొనియాడారు. సేవా దృక్పథంతో విద్యార్థులను తీర్చిదిద్దుతున్న నిర్వాహకులను ఈ సందర్భంగా వారు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి నిలయం గౌరవ అధ్యక్షులు కె.విద్యాసాగర్, అధ్యక్షులు రంగ రామన్న, కార్యదర్శి టి.సత్యనారాయణ, ముఖ్య కార్యదర్శి కాసర్ల తిరుపతి, కోశాధికారి సూరం లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు ఆరేపల్లి కొమురయ్య, మహిళా ప్రముఖురాలు రాచకొండ విజయ లక్ష్మి, పాఠశాల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు

# ప్రొబేషనరీ డిఎస్‌పి శిక్షనార్థులకు రిటైర్డ్ డిజిపి అంజనీకుమార్‌తో ఇంటరాక్షన్





గండిపేట(క్రైం మిర్రర్): ఆర్‌బీవీఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీలోని సెమినార్ హాల్--2లో ప్రొబేషనరీ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శిక్షణార్థులకు ప్రత్యేక గెస్ట్ లెక్చర్‌ను రిటైర్డ్ డిజిపి అంజనీకుమార్‌తో నిర్వహించారు. అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ నిర్ణయం మేరకు ప్రొబేషనరీ డిఎస్‌పిలకు సీనియర్ అధికారులో ఇంటరాక్షన్ కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిటైర్డ్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ అంజనీకుమార్ హాజరై అర్బన్ సొసైటీలో కమ్యూనలిజం, లాఅండ్ఆర్డర్ పై దాని ప్రభావం అనే అంశంపై ప్రసంగించారు. గెస్ట్ అధికారిణి మధుకర్‌స్వామి, డిప్యూటీ డైరెక్టర్(ఇండక్షన్) స్వాగతించ ఇసభను ప్రారంభించారు. మాట్లాడుతూ అర్బన్ సమాజంలో పోలీస్ అధికారులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలీస్



అధికారులు మంచి హదయంతో పాటు సెక్యులర్ భావజాలంతో వ్యవహరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రపంచంలో ఎక్కడైనా అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటాయని, చిన్న స్థాయి మత సంబంధిత వివాదాలను నిర్లక్ష్యం చేస్తే అవే పెద్ద మత కలహాలకు దారి తసీఇ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తాయని హెచ్చరించారు. అలాగే ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పోలీస్ అధికారులు తమ నైపుణ్యాలను నిరంతరం అభివద్ధి చేసుకోవాలని సూచించారు. శాంతిభద్రతలను సమర్థవంతంగా నిర్వహించడానికి కమ్యూనిటీ పోలిసింగ్ విధానాన్ని అమలు చేయడం అత్యవసరమని పేర్కొన్నారు. అన్ని మతాలను సమానంగా గౌరవించడం, సమగ్ర సమాచారం వ్యవస్థను అభివద్ధి చేసుకోవడం ద్వారా ప్రజలకు న్యాయం చేయగలమని వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ మధుకర్‌స్వామి, రామారావు, అకాడమీ అధికారులు, శిక్షణార్థులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులను పూర్తి చేయాలని ఎమ్మెల్యేను కోరిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి

**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నాయకులు ఎప్పటికప్పుడు తెలుసుకోని తన దృష్టికి తేవాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ సూచించారు. గండిపేట మండలం జీహెచ్ఎంసీ 121, 122, 123 డివిజన్స్ పరిధిలో ఉన్న పలు అభివృద్ధి పనులను పూర్తిస్థాయిలో చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి గురువారం ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను కలిసి కోరారు. పలు సమస్యలపై ఆయనకు వివరించారు. త్వరలోనే అన్ని సమస్యలు పరిష్కరిస్తానని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కార్పొరేటర్ సాగర్ గౌడ్, సురేష్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రేమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి పేదలకు వరం

### -- బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి



**గండిపేట(క్రైం మిర్రర్):** ఆపదలో ఉన్న వారికి సీఎం సహాయ నిధి వరంలా మారిందని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి అన్నారు. హైదర్షాకోట్‌కు చెందిన లావేటి శైలజకు సీఎం రిలీఫ్‌ఫండ్ నుంచి 26 వేల రూపాయలు మంజూరు కావడంతో గురువారం ఆయన చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం సహాయ నిధి ద్వారా అనేక మందికి లబ్ధి చేకూర్చుతుందన్నారు. ప్రజలు తమ ధరఖాస్తులను సరైన పద్ధతిలో సమర్పిస్తే వెంటనే నిధులు మంజూరైయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.....

## రాజేంద్రనగర్ నియోజకవర్గ విభజనపై అసెంబ్లీలో చర్చ

### అభ్యంతరం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్



**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో జీహెచ్ఎంసీ పునరి?వ్యవస్తీకరణలో భాగంగా రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని సైబరాబాద్, హైదరాబాద్, ఫ్యూచర్‌సిటీలుగా మూడు వేర్వేరు విభాగాలుగా విభజించడంపై ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అభ్యంతరం వ్యక్తం చేశారు. పాలనాపరమైన ఇబ్బందులు, నియోజకవర్గం మూడు వేర్వేరు కమిషనరేట్ల పరిధుల కిందకు రావడం వల్ల సామాన్య ప్రజలు పాలనాపరంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఒకే నియోజకవర్గం వేర్వేరు జోన్లలో ఉంటం వల్ల అభివృద్ధి పనులు, పోలీసులు యంత్రాంగం మధ్య సమన్వయం లోపిస్తుందని పేర్కొన్నారు. ప్రజల సౌకర్యార్థం రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని పూర్తిగా సైబరాబాద్ లేదా ఫ్యూచర్‌సిటీ పరిధిలోకి తీసుకువచ్చి ఒకే కమిషనరేట్ కింద ఉంచాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ విభజనను సరిదిద్ది, పరిపాలనను క్రమబద్ధీకరించడం ద్వారా నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.